ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -358 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం 16 ఏప్రిల్ 2026


# ‘డీలిమిటేషన్’ను వ్యతిరేకిస్తాం

**మహిళా రిజర్వేషన్‌కు ఓకే**

**ఇండియా వేదిక నిర్ణయం**

**న్యూఢిల్లీఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్**
కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువస్తున్న డీ లిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును వ్యతిరేకించాలని ఇండియా వేదిక పార్టీలు నిర్ణయించాయి. రాజ్యసభలో



# బీహార్ ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి ప్రమాణం

**పాట్నా ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్:** బీహార్ నూతన ముఖ్యమంత్రిగా బిజెపి నాయకులు సామ్రాట్ చౌదరి బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. పాట్నాలోని లోక్‌భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సామ్రాట్ చౌదరి చేత గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ప్రమాణస్వీకారం చేయించారు. అలాగే, జెడి(యు) సీనియర్ నాయకులు బిజేంద్ర ప్రసాద్ యాదవ్, విజయ్ కుమార్ చౌదరీ కూడా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బహుశా ఈ ఇద్దరు నాయకులు ఉపముఖ్యమంత్రులుగా వ్యహరిస్తారని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్య మంత్రి నితీష్‌కుమార్‌తో పాటు బిజెపి జాతీయ అధ్యక్షులు నితీన్ నబిన్, కేంద్ర మంత్రులు జెపి నడ్డా, బిజెపి, జెడి(యు) నాయకులు పాల్గొన్నారు.




# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

**మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ**

**ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం**

**వాడీవేడీగా సాగనున్న సమావేశాలు**




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్:** పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. **మిగతా 2లో...**

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కూటమి
# సంపూర్ణ మద్దతు

**చంద్రబాబు నివాసంలో ముగిసిన ఎన్డీయే నేతల సమావేశం**

**బిల్లుకు మద్దతుగా వైసీపీ సహా అన్ని పార్టీలను ఆహ్వానించాలని నిర్ణయం**

**ఈ నెల 17న అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేక కార్యక్రమం**

**జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కృతజ్ఞతా కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానం**

**అమరావతి:ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్**
మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు నిర్ణయించాయి. మిగతా 2లో...



# బాలికలదే పైచేయి

**ఇంటర్ ఫలితాలు విడుదల**

**కృష్ణా ఫస్ట్, అన్నమయ్య లాస్ట్**

**మే 21 నుంచి సప్లిమెంటరీ**

**ఫీజు గడువు ఏప్రిల్ 27 వరకు**



**అమరావతి:ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్**
ఇంటర్మీడియేట్ ఫలితాల్లో బాలికలు మరోసారి తమ సత్తా చాటారు. ఈ సారి కూడా బాలికలే హవానే కొనసాగింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో బాలుర కంటే బాలికలే పైచేయి సాధించారు. 2026 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా బుధవారం విడుదల చేశారు. మొదటి సంవత్సరంలో 77శాతం, రెండవ సంవత్సరంలో 81శాతం ఉత్తీర్ణత నమోదయింది. 4,71,864 మంది తొలి ఏడాది పరీక్షలకు హాజరవ్వగా వీరిలో 3,61,526 మంది**మిగతా 2లో...**

# హార్ముజ్‌ను తెరుస్తున్నాం

**చైనా కోసండప్రపంచం కోసమే : ట్రంప్**

**ఇరాన్ యుద్ధం ముగియబోతోంది**

**రెండో విడత చర్చలకు దౌత్య యత్నాలు**

**వాషింగ్టన్‌లో ఇజ్రాయిల్, లెబనాన్ రాయబారుల భేటీ**


2లో.

# పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి

**పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం...**

**పల్నాడు జిల్లా లో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 62 గ్రామీణ ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు**

**పేదల ఆకలి తీరినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని వ్యాఖ్య**

**గత ప్రభుత్వం అన్నదానాన్ని అడ్డుకుందని తీవ్ర విమర్శలు**

**రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్ల మొత్తం సంఖ్య**

2లో.



# మత్స్యకారుల హక్కుల్ని చంద్రబాబు తాత కూడా తీసుకోలేరు: జగన్



**కళ్లు మూసి తెరిచేలోగా మళ్లీ మన ప్రభుత్వమన్న జగన్**

**జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ**

**తమ హయాంలో రూ.26 వేల కోట్లతో పోర్టులు, హార్బర్లు నిర్మించామని వెల్లడి**

**అధికారంలోకి రాగానే మత్స్యకారుల హక్కులు కాపాడతామని హామీ**

**అమరావతి:ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్**
మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై, సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోందని, దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. **మిగతా 2లో...**

# టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు**

**ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పోలిట్ బ్యూరోలో స్థానం**

**పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు**

**అమరావతి:ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్**
టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్‌ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారు. ఇప్టపికే పార్టీలో అంతా తానై నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు. **మిగతా 2లో...**



# సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు...

**ఐదుగురి మృతి... 12 మంది పరిస్థితి విషమం**



**సత్యసాయి జిల్లా కదిరిలో భారీ పేలుడు -డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన**

**ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి -20 మందికి తీవ్ర గాయాలు**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం**

**కదిరి :ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్**
శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు**మిగతా 2లో...**

# బాలికలదే పైచేయి

**మొదటిపేజీ తరువాయి**

మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 4,46,537 మంది విద్యార్థులు హాజరు కాగా 3,59,816 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో బాలికలు 81శాతం, బాలురు 72శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో బాలికలు 85శాతం, బాలురు 76శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో బాలుర కంటే బాలికలు 4శాతం అదనంగా ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 90శాతంతో ద్వితీయ సంవత్సరంలో 92శాతంతోనూ కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలవగా, అన్నమయ్య జిల్లా ప్రథమ సంవత్సరంలో 62శాతం, ద్వితీయ సంవత్సరంలో 67శాతం సాధించి చివరి స్థానంలో నిలిచింది. గ్రూపుల వారీగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపిసిలో 77 శాతం, బైపిసి విద్యార్థులు 72, సిఇసి 50, హెచ్ఇసి 45, ఎంఇసి 88శాతం చొప్పున ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి, బైపిసి 83శాతం, సిఇసి 63శాతం, హెచ్ఇసి 62శాతం, ఎంఇసి 81శాతం చొప్పున ఉత్తీర్ణులయ్యారు.

ఒకేషనల్ లో..!

ఒకేషనల్ కోర్సులో మొదటి సంవత్సరం విద్యార్థులు 61శాతం ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరంలో 74శాతం సాధించారు. ప్రథమ సంవత్సరంలో బాలికలు 71శాతం, బాలురు 49శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో బాలికలు 83శాతం, బాలురు 62శాతం సాధించారు.

సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల హవా

ఇంటర్ ఫలితాల్లో సంక్షేమ హాస్టళ్లు విద్యార్థులు హవా సాధించారు. అందరి కంటే బిసి సంక్షేమ హాస్టళ్లల్లో చదువుతున్న ప్రథమ సంవత్సరంలో 97శాతం, ద్వితీయ సంవత్సరంలో 94శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎపిఆర్జెసి విద్యార్థులు తొలి సంవత్స రంలో 92శాతం, ద్వితీయ సంవత్సరంలో 95శాతం సాధించారు. గిరిజన సంక్షేమ హాస్టళ్లల్లో చదువుతున్న ప్రథమ సంవత్సరం విద్యార్థులు 90శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 93శాతం సాధించారు. కెజిబివి తొలి సంవత్సరం విద్యార్థులు 84శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 87శాతం ఉత్తీర్ణుల య్యారు. సంక్షేమ హాస్టళ్లల్లో చదువుతున్న తొలి సంవత్సరం విద్యార్థులు 87శాతం, ద్వితీయ సంవ త్సరం విద్యార్థులు 94శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్లో తొలి సంవత్సరం విద్యార్థులు 75శాతం సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 80శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 54, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 68శాతం, ఎయిడెడ్లో తొలి సంవత్సరం విద్యార్థులు 46శాతం, ద్వితీయ సంవత్సరం 64శాతం సాధించారు. హైస్కూల్ ప్లస్లో తొలి సంవత్సరం 45శాతం ఉత్తీర్ణత కాగా, ద్వితీయ సంవత్సరం 57శాతంగా నమోదైంది. ప్రైవేట్ జూనియర్ కళాశాలలు తొలి సంవత్సరంలో 80% మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 82% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి**

ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం-2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు. 84వ రాజ్యాంగ సవరణ చట్టం-2001లో ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332లను సవరించి 1971 జనాభా లెక్కల ప్రకారమే పార్లమెంటు, అసెంబ్లీల సీట్లను కేటాయించాలని పేర్కొన్నారు.

2026 తర్వాత తొలి జనాభా లెక్కలు చేపట్టేంతవరకూ వాటిని పునర్విభజించకూడదని షరతు విధించారు.

2003లో చేసిన 87వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 81, 82, 170, 330లను సవరించి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను పెంచకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా రాష్ట్రాల్లోని స్థానాలను పునర్విభజించు కోవడానికి అవకాశం కల్పించారు. దీని ప్రకారం 2008లో నియోజకవర్గాల పునర్విభజన చేయగా 2009 ఎన్నికల్లో అవి అమల్లోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పునర్విభజన కోసం సుప్రీంకోర్టు ప్రస్తుత/ మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కానుంది. బిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కమిషన్ అమల్లోకి వస్తుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత/మాజీ న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గానీ, ఆయన నామినీగానీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అలాగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమితులవుతారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు, అసెంబ్లీలతోపాటు, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాల పునర్విభజననూ చేపడుతుంది.

తాజా జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఎన్ని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు ఉండాలన్నది ఈ కమిషన్ నిర్ణయిస్తుంది. అలాగే రాష్ట్రాలవారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను విభజిస్తుంది.

# నీటి భద్రత కోసం 'జలధార' యాక్షన్ ప్లాన్

## : సీఎం చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి:ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా సహా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.పోలవరం ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, హోటళ్లు, షాపింగ్ ఏరియాలతో పాటు పోలవరం-పాపికొండలు-భద్రాచలం మార్గంలో బోటింగ్ సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభించేలా పనులు వేగవంతం చేయాలన్నారు.



ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. పునరావాస పనులను వేగవంతం చేసి, నిర్వాసితుల తరలింపును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రాజెక్టుకు రూ.27,089 కోట్లు ఖర్చు కాగా, మిగిలిన పనులకు మరో రూ.5,108 కోట్లు అవసరమని అధికారులు వివరించారు.రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు స్టేజ్-1 పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. హంద్రీనీవా ద్వారా ఇప్పటివరకు 52 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని, వంశధార నదిపై ప్రతిష్ఠాత్మకమైన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగినందున వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపుడిశెల ప్రాజెక్టు పనులనూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. పోలవరం-నల్లమల సాగర్ అనుసంధానానికి సంబంధించిన డీపీఆర్‌కు త్వరగా ఆమోదం పొందేలా చూడాలని సూచించారు.

రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది 0.79 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పునరుద్ధరించేందుకు త్వరగా టెండర్లు పిలవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హార్ముజ్‌ను తెరుస్తున్నాం

వాషింగ్టన్ : ప్రపంచ దేశాల కోసం హార్ముజ్ జలసంధిని శాశ్వతంగా తెరుస్తున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. 'హార్ముజ్ జల సంధిని నేను శాశ్వతంగా తెరిచినందుకు చైనా చాలా సంతోషిస్తోంది. నేను చైనా కోసం,ప్రపంచం కోసం ఆ పని చేశాను. ఈ పరిస్థితి ఇకపై ఎన్నడూ ఉత్ప న్నం కాదు. ఇరాన్‌కు ఆయుధాలు పంపరాదని వారు అంగీకరించారు. కొన్ని వారాల క్రితం నేను అక్కడికి వెళ్లినప్పుడు అధ్యక్షుడు జిన్‌పింగ్ నన్ను పెద్దగా, బలంగా హత్తుకున్నారు. మేము కలిసి పనిచేసుకుం టున్నాం' అని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. కాగా ఇరాన్‌కు ఆయుధాలు అందించవద్దని జిన్‌పింగ్‌కు లేఖ రాశా నని ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇరాన్‌కు చైనా ఆయుధాలు అందిస్తోం దని తాను విన్నానని, అలా చేయవద్దని కోరుతూ లేఖ రాశానని చెప్పారు. తాను అలా చేయడం లేదని జిన్‌పింగ్ ప్రత్యుత్తరం ఇచ్చారని అన్నారు.

### ఇరాన్ యుద్ధం ముగియబోతోంది

ఇరాన్‌పై మొదలు పెట్టిన యుద్ధం త్వరలోనే ముగియబోతోందని అమెరికా అధ్యక్షుడు చెప్పారు. యుద్ధాన్ని సైనిక చర్యతో ముగించబోవడం లేదని ఆయన తెలిపారు. ఇరాన్‌తో రెండో విడత చర్చలకు అమెరికా



సిద్ధమవుతున్న వేళ ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'మాపని ఇంకా పూర్తి కాలేదు. మేము నిష్క్రమిస్తే ఇరాన్ పునర్నిర్మాణానికి 20 సంవత్సరాలు పడుతుంది. ఏం జరుగుతుందో చూద్దాం. ఒప్పందం చేసుకోవాలని వారు బలంగా కోరుకుంటున్నారని నేను అనుకుంటున్నాను' అని ట్రంప్ చెప్పారు. ఫాక్స్ బిజినెస్ ప్రతినిధితో ట్రంప్ బుధవారం మాట్లాడుతూ ఇరాన్‌పై ప్రత్యక్ష దాడి చేయాలన్న తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఇరాన్ అణు సామర్థ్యాన్ని నిర్మూలించడానికి ఆ చర్య అవసరమని అన్నారు. 'నేను ఆ పనిచేయకపోతే ఇరాన్ వద్ద ఇప్పటికే అణ్వాయుధం ఉండేది. ఒకవేళ వారి వద్ద అణ్వాయుధం ఉంటే మీరు వారిని సర్ అని వినయంగా పిలవాల్సి వచ్చేది. అలా జరగాలని ఎవరూ కోరుకోరు' అని ట్రంప్ చెప్పారు. అలాగే పదివేల మందితో యూఎస్ బలగాలు పశ్చిమాసియాలో మకాం వేసి ఉన్నట్టు తెలిపారు.

### హార్ముజ్‌లో నౌకల రవాణాను అనుమతించండి : అమెరికాను కోరిన సౌదీ

హార్ముజ్ జలసంధి మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఇరాన్‌తో చర్చలు జరపాలని అమెరికా ప్రభుత్వాన్ని సౌదీ అరేబియా కోరింది. లేకుంటే ప్రాంతీయ, ఆర్థిక సంక్షోభం తీవ్రతరమవుతుందని హెచ్చరించింది. హార్ముజ్ మూసివేతకు ప్రతీకారంగా గల్ఫ్‌కు ఆవల ఇరాన్ దాడులు చేయవచ్చునని, ఇతర కీలక సముద్ర మార్గాలను అడ్డుకోవచ్చునని అరబ్ అధికారులు వాషింగ్టన్ పోస్ట్ పత్రికకు తెలియజేశారు. సౌదీ అరేబియాలోని కీలక బాబ్ అల్-మందెబ్ జలసంధిని ఇరాన్ లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్నదని సౌదీ ఆందోళన చెందుతోంది. ఎర్ర సముద్రంలోని ఈ జలసంధి ద్వారానే సౌదీ నుంచి చమురు ఎగుమతులు ఎక్కువగా జరుగుతుంటాయి. బాబ్ ఎల్-మందెబ్‌ను మూసివేయాలని ఇరాన్ అనుకుంటే హౌతీలు జత కలుస్తారని యెమన్ నిపుణుడు ఆడం బరన్ చెప్పారు. గాజా ఘర్షణ సమయంలో హౌతీలు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించారని ఆయన గుర్తు చేశారు.

# 'డీలిమిటేషన్'ను వ్యతిరేకిస్తాం

**మొదటిపేజీ తరువాయి**

ప్రతిపక్షనేత,ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో బుధవారం సాయంత్రం ఇండియా వేదిక పార్టీ నేతల సమావేశం జరిగింది. వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలతో పాటు, డీ లిమిటేషన్, మహిళారిజర్వేషన్ల బిల్లు అంశాలను చర్చించాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను తీసుకువస్తున్నట్లు సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. అనంతరం మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ డీ లిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఇండియా వేదిక పార్టీలు పార్లమెంటులో ఐక్యంగా పోరాడుతాయని చెప్పారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్ విభజన నిర్ణయం తీసుకుందని అన్నారు. తొలుత జనగణన పూర్తి చేయాలని, కొత్త జనాభా లెక్కల ఆధారంగానే డీ లిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేసమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా వేదిక అనుకూలంగా ఉందని, దానిని వ్యతిరేకించడం లేదని అన్నారు. అయితే, మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తీసుకువస్తున్న తీరు సరికాదని చెప్పారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని విమర్శించారు. రాజ్యాంగంలోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. 'డీలిమిటేషన్‌కు సంబంధించి జనాభా గణన అంశంపై స్పష్టత లేదు. రాజ్యాంగంలోని అన్ని హక్కుల్ని తీసేసుకుంటున్నారు.

# సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు..

**మొదటిపేజీ తరువాయి**

డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

**మొదటిపేజీ తరువాయి**

29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు చేశారు.జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్లు-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు-59, రాష్ట్ర కార్యదర్శులు-77 తో పునర్నిర్మించారు.ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకకున్నారు. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్ అత్యున్నత స్థాయికి ఎదిగారు. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించారు. జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు చేశారు. 185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించింది. బీసీ-77, ఎస్సీ-25, ఎస్టీ-7, మైనార్టీ-13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి చంద్రబాబు కమిటీల కూర్పు చేపట్టినట్లు అర్థంఅ వుతోంది.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కూటమి సంపూర్ణ మద్దతు

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కూటమి నేతల సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానం చేశారు. ఈ బిల్లు విషయంలో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావాలని, వైసీపీని సైతం ఆహ్వానించాలని నిర్ణయించారు. ఈ భేటీలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. లోక్‌సభలో మహిళా బిల్లుపై ఈ నెల 17న చర్చ జరగనుండగా, అదే రోజున అమరావతిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై, సభా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్రంలోని మహిళా ప్రముఖులను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు.బిల్లు ప్రవేశపెట్టే రోజున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీకి, మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా, నియోజకవర్గ స్థాయిలో విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని కూడా సమావేశంలో చర్చించారు. ß

# పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి

పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృథా అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని ధరణికోటలో ఏర్పాటు చేసిన గ్రామీణ అన్న క్యాంటీన్‌ను ఆయన కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసి, అక్కడి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు, క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు, కార్మికులకు ఆయనే స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, "పేదవాడి ఆకలి తీర్చడానికే ప్రజా ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రతకు నాంది పలికారు. అదే స్ఫూర్తితో సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం" అని అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే తొలుత పట్టణాల్లో, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కొత్తగా 62 గ్రామీణ క్యాంటీన్లు ప్రారంభం కావడంతో, రాష్ట్రంలో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరిందని, త్వరలో మరో 5 సిద్ధమవుతాయని వివరించారు.అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోజూ 2.10 లక్షల మంది ఆకలి తీర్చుకుంటున్నారని, దీనికోసం ప్రభుత్వం రోజుకు రూ.54 లక్షలకు పైగా ఖర్చు చేస్తోందని సీఎం తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. కొత్తగా ప్రారంభించిన క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్లు, వాటి నిర్వహణకు ఏడాదికి అదనంగా రూ.58 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "గత పాలకులు అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టగొట్టారు. వారికి విధ్వంసం, హింస, కూల్చడం మాత్రమే తెలుసు. అందుకే ఆ పార్టీ పేరును 'గొడ్డలి పార్టీ'గా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హతను వైసీపీ కోల్పోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల హక్కుల్ని చంద్రబాబు తాత కూడా తీసుకోలేరు: జగన్

**మొదటిపేజీ తరువాయి**

నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో రూ.26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తి చేశామని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు.

2024 మార్చి 12న తాము జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని, కానీ నేటికీ దానిని మత్స్యకారులకు ఎందుకు అప్పగించలేదని కూటమి ప్రభుత్వాన్ని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా, వారి పొట్ట కొడుతోందని విమర్శించారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

మార్చి 12న నారా లోకేశ్ జువ్వలదిన్నెను సందర్శించగా, 16న ఇక్కడ సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని జగన్ ఆరోపించారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ దొంగతనం చేశారని, అందుకే ఒక్కరినీ అరెస్టు చేయలేదని అన్నారు. బోట్లు ఎత్తుకెళ్లేవారికి ముఖ్యమంత్రి కొడుకు ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కుంకనూరు గ్రామంలో బాలామృతం కిట్ పంపిణీ

## అంగన్వాడీ టీచర్ అవగాహన కార్యక్రమం

**దేవనకొండ ఏప్రిల్ 15( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలం కుంకనూరు గ్రామంలో బాలామృతం కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బాలామృతం కిట్లను పంపిణీ చేశారు.
అంగన్వాడీ టీచర్ స్వయంగా తల్లులకు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా బాలామృతం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.పిల్లల పెరుగుదలలో పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు.బాలామృతం ద్వారా అవసరమైన విటమిన్లు, ఖనిజాలు అందుతాయని చెప్పారు.తల్లులు పిల్లలకు ప్రతిరోజూ బాలామృతం ఇవ్వాలని సూచించారు.
పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు.
అలాగే శుభ్రత పాటించడం ఎంతో అవసరమని వివరించారు.చిన్నారులకు సమయానికి ఆహారం అందించాలని తెలిపారు.అంగన్వాడీ సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.



ప్రతి నెల పిల్లల బరువు, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు.పోషకాహార లోపం రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తల్లులు ఆసక్తిగా కార్యక్రమాన్ని గమనించారు.వారి సందేహాలకు అంగన్వాడీ టీచర్ సమాధానాలు ఇచ్చారు.పిల్లల భవిష్యత్తు కోసం ఆరోగ్యం ముఖ్యమని వివరించారు.సమతుల్య ఆహారం అవసరాన్ని తెలియజేశారు.బాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని చెప్పారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.గ్రామంలో ఆరోగ్యంపై చైతన్యం పెరిగింది.
తల్లులు కార్యక్రమాన్ని అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.
అంగన్వాడీ టీచర్ సేవలను గ్రామస్తులు ప్రశంసించారు.
బాలామృతం కిట్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కోటకొండ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**దేవనకొండ ఏప్రిల్ 15 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలోని పి. కోటకొండ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా 0–3 సంవత్సరాల పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.పిల్లల మెదడు అభివృద్ధికి అవసరమైన ఉద్దీపనలపై తల్లులకు అవగాహన కల్పించారు.
ప్రారంభ దశలోనే సరైన పోషణ, సంరక్షణ ఎంత ముఖ్యమో వివరించారు.పిల్లల అభివృద్ధి మైలురాళ్లను ఎలా గుర్తించాలో తెలియజేశారు.తల్లి–బిడ్డల మధ్య పరస్పర చర్యలు కీలకమని నిపుణులు సూచించారు.



ఆటల ద్వారా నేర్చుకునే విధానాన్ని ప్రోత్సహించారు.ఆట ఆధారిత అభ్యాసం పిల్లల మానసిక వికాసానికి దోహదం చేస్తుందని చెప్పారు.పిల్లలతో మాట్లాడటం, పాటలు పాడటం, కథలు చెప్పడం అవసరమని వివరించారు.తల్లులు పిల్లల అభివృద్ధిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.సమయానికి టీకాలు, పోషకాహారం ఇవ్వడం ముఖ్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా తల్లుల్లో మంచి అవగాహన ఏర్పడింది.పిల్లల ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై చైతన్యం పెరిగింది.కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ చందన పాల్గొన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.గ్రామంలోని అనేక మంది తల్లులు హాజరయ్యారు.తల్లులు ఆసక్తిగా పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్నారు.
ఈ కార్యక్రమం గ్రామంలో మంచి స్పందన పొందింది.పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా సమాజంలో అవగాహన పెరుగుతోంది.ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కరిడికొండ, బుర్రకుంట గ్రామలలో పోషణ పక్వాడ కార్యక్రమం

## చిన్నారుల ఆరోగ్యం కోసం తల్లులకు అవగాహన







**దేవనకొండ ఏప్రిల్ 15 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**దేవనకొండ మండలంలోని కరిడికొండ,బుర్రగుంట గ్రామలలో పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా 0–3 సంవత్సరాల పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.పిల్లల మెదడు అభివృద్ధికి అవసరమైన ఉద్దీపనలపై తల్లులకు అవగాహన కల్పించారు.ప్రారంభ దశలోనే సరైన పోషణ, సంరక్షణ ఎంత ముఖ్యమో వివరించారు.పిల్లల అభివృద్ధి మైలురాళ్లను ఎలా గుర్తించాలో తెలియజేశారు.తల్లి–బిడ్డల మధ్య పరస్పర చర్యలు కీలకమని నిపుణులు సూచించారు.ఆటల ద్వారా నేర్చుకునే విధానాన్ని ప్రోత్సహించారు.ఆట ఆధారిత అభ్యాసం పిల్లల మానసిక వికాసానికి దోహదం చేస్తుందని చెప్పారు.పిల్లలతో మాట్లాడటం, పాటలు పాడటం, కథలు చెప్పడం అవసరమని వివరించారు.తల్లులు పిల్లల అభివృద్ధిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.సమయానికి టీకాలు, పోషకాహారం ఇవ్వడం ముఖ్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా తల్లుల్లో మంచి అవగాహన ఏర్పడింది.పిల్లల ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై చైతన్యం పెరిగింది.కార్యక్రమంలో సూపర్వైజర్ షాహినా బేగం, శివలింగమ్మ, అంగన్వాడి టీచర్లు, తల్లులు, పిల్లలు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.గ్రామల లోని అనేక మంది తల్లులు హాజరయ్యారు.తల్లులు ఆసక్తిగా పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమం గ్రామల లో మంచి స్పందన పొందింది.పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా సమాజంలో అవగాహన పెరుగుతోంది.ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత (హెచ్ పీ వీ ) వ్యాక్సిన్ పంపిణీ

## డాక్టర్ విజయభాస్కర్

**దేవనకొండ ఏప్రిల్ 15( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల ఆరోగ్య పరిరక్షణకు కీలకమైన చర్యగా ఉచితంగా హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలోసక్రమంగా నిర్వహించడం జరిగింది.
హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వల్లగర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందనిడాక్టర్ విజయభాస్కర్ తెలిపారు.ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారాఆ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చని చెప్పారు.ప్రత్యేకంగా 9 నుండి 14 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలు
ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.
ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూప్రజలకు ఈ టీకా ప్రాముఖ్యతను వివరిస్తున్నారు.పిల్లల తల్లిదండ్రులు కూడా ముందుకు



వచ్చితమ పిల్లలకు టీకా వేయించేందుకు ఆసక్తి చూపుతున్నారు.ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితంగా

అందుబాటులో ఉండడంప్రజలకు ఎంతో ఉపశమనంగా మారింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిసక్రమంగా రిజిస్ట్రేషన్ నిర్వహించిటీకా ప్రక్రియను సురక్షితంగా పూర్తి చేస్తున్నారు.టీకా తీసుకున్న తర్వాత ఎలాంటి భయం అవసరం లేదనిడాక్టర్లు స్పష్టం చేశారు.ప్రజలు అపోహలను పక్కనపెట్టిఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలనివైద్యులు కోరారు.ఈ కార్యక్రమం ద్వారాభవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ కేసులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.దేవనకొండ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనిడాక్టర్ విజయభాస్కర్ పిలుపునిచ్చారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతోఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు.ప్రభుత్వం చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్నిప్రజలు అభినందిస్తున్నారు.మహిళల ఆరోగ్య రక్షణలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగాప్రాంత ప్రజలు భావిస్తున్నారు.

# గృహగణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## ఖచ్చితమైన డేటాతో ప్రభుత్వ ప్రణాళికలకు బలమైన పునాది - అదనపు కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 15)**
జనగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించడం ద్వారా ఖచ్చితమైన సమాచారం సేకరణ సాధ్యమవుతుందని, ఆ డేటా ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలకు కీలకంగా మారుతుందని నగరపాలక అదనపు కమిషనర్, సిటీ సెన్సస్ ఆఫీసర్ ఆర్జివి, డిప్యూటీ కమిషనర్, చార్జ్ ఆఫీసర్ సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు.
భారతదేశ జనాభా గణన2027 కార్యక్రమంలో భాగంగా నగరంలో చేపట్టనున్న ఇంటిగణన ప్రక్రియపై ఎన్యూమరేట్లు, సూపర్వైజర్లు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ స్కూల్, దామోదరం సంజీవయ్య మెమోరియల్ మున్సిపల్ స్కూల్, డాక్టర్ పి.జె. అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ స్కూల్లలో ఈ శిక్షణలు నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇంటిగణనలో ప్రతి వివరాన్ని జాగ్రత్తగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సమగ్ర డేటా ఆధారంగా ప్రజలకు అవసరమైన సేవలు, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు.
నగరంలో మొత్తం 490 మంది ఎన్యూమరేట్లు, 79 మంది సూపర్వైజర్లు, 28 మంది ఫీల్డ్ ట్రైనర్లకు ఇద్దరు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. ఈ నెల 15 నుండి 17 వరకు మొదటి బ్యాచ్, 21 నుండి 23 వరకు రెండో బ్యాచ్కు ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.జనగణన ప్రక్రియలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి, సమగ్ర సమాచార సేకరణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సెన్సస్ ఇంచార్జీ ఎస్. ఇశ్రాయోలు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, హెడ్ మాస్టర్ రెడ్డిపోగు విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ దేయ్యం

## వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్






**చిప్పగిరి, ఏప్రిల్ ,15,( రిపబ్లిక్ న్యూస్)**
ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ దేయమని ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ అన్నారు ,బుధవారం ఆలూరు నందు అన్న క్యాంటీన్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆదేశాల మేరకే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని ,పేద మరియు మధ్యతరగతి ప్రజల కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తుందని, అన్న క్యాంటీన్ ద్వారా ఆకలి సమస్యను తగ్గించే దిశగా ఇది ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాలలో 904 మార్కులు సంపాదించిన ఎన్ కొంతలపాడు గ్రామానికి చెందిన మంద నీలావతి

## తండ్రి మంద శ్రీనివాసులు తల్లి లలితమ్మ కష్టానికి ప్రతి ఫలం

## డాక్టర్ అవ్వడంమే నా లక్ష్యం :నీలావతి

**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 15,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలంలోని మారుమూల గ్రామమైనటువంటి ఎన్ కొంతలపాడు గ్రామానికి చెందిన మంద శ్రీనివాసులు మంద లలితమ్మ కూలి పని చేసుకుంటూ జీవన సాగించేటటువంటి వీరికి నలుగురు కుమార్తెలు ఇద్దరు కుమారులు, మూడవ కుమార్తె మందనీలావతి ఆళ్లగడ్డ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ 2 ఇయర్ బై పి సి చదువుతుంది ఇంటర్ ఫలితాల్లో ఫలితాల్లో 904 మార్కులతో పాసై తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ము చేయకుండా నీట్ లో మంచిర్యాంకు సంపాదించి డాక్టర్ అవ్వడమే నా లక్ష్యం అని అన్నారు. నీలావతిని తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు,గ్రామస్తులందరూ కూడా అభినందించారు



# కర్నూలులో భారీగా మొబైల్ ఫోన్ల రికవరీ

## 529 ఫోన్లు బాధితులకు అందజేత

### రూ. 1.10 కోట్లు విలువైన మొబైల్స్ పంపిణీ నాలుగు విడతల్లో 2,402 ఫోన్లు రికవరీ చేసిన పోలీసులు







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 15)**
కర్నూలు జిల్లా పోలీసుల చురుకైన చర్యల ఫలితంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పెద్దఎత్తున రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన "మొబైల్ రికవరీ మేళా"లో 529 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ బాధితులకు అందజేశారు. ఈ ఫోన్ల మొత్తం విలువ సుమారు రూ. 1 కోటి 10 లక్షలు.
కర్నూలు సైబర్ ల్యాబ్ మరియు జిల్లా పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఈ రికవరీ చర్యలు ఫలితంగా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాల నుండి ఫోన్లు ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ప్రజలు బస్సులు, రైళ్లు, రైల్వే స్టేషన్లు, జాతరలు వంటి ప్రదేశాల్లో మొబైల్ ఫోన్లు కోల్పోతున్నారని తెలిపారు. మొబైల్ పోయిన వెంటనే కర్నూలు పోలీసు వెబ్సైట్లో ఐఎంఈఐ వివరాలు నమోదు చేస్తే ఫోన్లను రికవరీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఈ సేవ పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు.తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇప్పటివరకు నాలుగు విడతల్లో మొత్తం 2,402 మొబైల్ ఫోన్లను (రూ. 4 కోట్ల 8 లక్షల విలువ) రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు వెల్లడించారు.మొబైల్ ఫోన్ ప్రాముఖ్యత రోజురోజుకీ పెరుగుతోందని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, వ్యాపార లావాదేవీలు అన్నీ మొబైల్లోనే ఉండటంతో వాటి భద్రతపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రికవరీ చేసిన ఫోన్లను అందుకున్న బాధితులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా పోలీసులకు, ముఖ్యంగా సైబర్ ల్యాబ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో పోయిన తమ ఫోన్లు ఇతర రాష్ట్రాల్లో దొరికినట్లు చెప్పడం విశేషం.
మొబైల్ రికవరీలో విశేషంగా కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు మధుసుధన్ రావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ సీఐ మస్తాన్ మరియు టెక్నికల్ టీమ్ పాల్గొన్నారు.

# గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో అరుదైన భారీ ట్యూమర్‌కు విజయవంతమైన శస్త్రచికిత్స

## కర్నూల్ మెడికల్ కాలేజీ వైద్యుల ప్రతిభ -75 ఏళ్ల వృద్ధుడిని ప్రాణాపాయం నుంచి రక్షించిన సర్జరీ బృందం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 15)**

కర్నూల్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుతూ అరుదైన మరియు క్లిష్టమైన రెట్రోపెరిటోనియల్ లైపోసార్కోమా కేసును విజయవంతంగా శస్త్రచికిత్స ద్వారా చికిత్స చేశారు.

జిల్లాలోని కొత్తబురుజుకు చెందిన 75 ఏళ్ల ముత్తయ్య అనే వృద్ధుడు కడుపులో నొప్పి, వాపుతో ఏప్రిల్ 6న ఆసుపత్రిలో చేరాడు. సర్జరీ విభాగం వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో, రోగి పొట్ట వెనుక భాగంలో సుమారు 30 సెం.మీ x 20 సెం.మీ పరిమాణంలో భారీ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించారు. ముఖ్య అవయవాలకు సమీపంగా ఉండటంతో శస్త్రచికిత్స అత్యంత క్లిష్టంగా మారింది. జనరల్ సర్జరీ విభాగం వైద్య బృందం సమన్వయంతో మూడు గంటలకు పైగా శ్రమించి ట్యూమర్‌ను పూర్తిగా తొలగించారు. అవసరమైన చోట కిడ్నీపై కూడా వైద్య జోక్యం చేపట్టి రోగిని ప్రాణాపాయం నుంచి రక్షించారు. ఈ శస్త్రచికిత్సలో వైస్ ప్రిన్సిపల్, సర్జరీ విభాగాధిపతి డా. హరి చరణ్ నాయకత్వంలో డా. విజయబాబు, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డా. నరేష్, అసిస్టెంట్లు డా. మహేష్, తజ్మహల్ హుస్సేన్, అనస్తీసియా విభాగం నుంచి ప్రొఫెసర్ డా. రామ శివ నాయక్, డా. అరుణలత,



డా. భార్గవ్ తదితరులు కీలక పాత్ర పోషించారు.

శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం స్థిరంగా ఉండి కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంఈ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు వైద్య బృందాన్ని అభినందిస్తూ, ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఆసుపత్రి ప్రతిష్ట మరింత పెరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రోగికి ఉచితంగా శస్త్రచికిత్సతో పాటు అన్ని వైద్య సేవలు అందించినట్లు వైద్యులు తెలిపారు.

# కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలు పరిష్కరించాలి

## జిల్లా ఎన్జీవోస్ అధ్యక్షుడు జవహర్‌కు వినతిపత్రం అందజేసిన నర్సులు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 15)**


జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులు, బోధన ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జిల్లా ఎన్జీవోస్ అధ్యక్షుడు జవహర్‌కు వినతిపత్రం సమర్పించారు.

గత 14 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ నర్సులు, 2020లో విడుదలైన రెగ్యులర్ స్టాఫ్ నర్సుల నోటిఫికేషన్ ప్రకారం తమ పూర్వ సేవలను వదులుకొని విధుల్లో చేరినట్లు తెలిపారు. తమ సేవలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నర్సులు తమ ప్రధాన డిమాండ్లను వెల్లడించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసే వరకు 100 శాతం వేతనాలు చెల్లించాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన లేదా ప్రమాదాలకు గురైన ఉద్యోగుల కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం అందించడంతో పాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించాలని, విధి నిర్వహణలో అనారోగ్యానికి గురైన వారికి మెడికల్ లీవ్స్ మంజూరు చేయాలని కోరారు. స్టాఫ్ నర్సులకు మెడికల్ లీవ్స్‌తో పాటు చైల్డ్ కేర్ లీవ్స్ కూడా ఇవ్వాలని అభ్యర్థించారు.

తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్జీవోస్ అధ్యక్షుడు జవహర్‌ను నర్సులు కోరారు. ఈ కార్యక్రమంలో నర్సులు మధులత, నాగమ్మ, మాధవి, అరుణ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండ మండలంలో ప్రత్యేక అధికారుల నియామకం: ఎంపీడీవో జ్యోతి వెల్లడి


**దేవనకొండ ఏప్రిల్ 15( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**



దేవనకొండ మండలంలోని గ్రామాల అభివృద్ధి మరియు పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు. మొత్తం 26 గ్రామాలకు ఈ నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. మండలంలోని వివిధ గ్రామాలకు కింది అధికారులను బాధ్యతలు అప్పగించారు. అలారుదిన్నె, దేవనకొండ, కరివేముల గ్రామాలకు ఎస్. జ్యోతి నియమితులయ్యారు. అలాగే బండపల్లి, గుండ్లకొండ, పాలకుర్తి గ్రామాలకు మొహమ్మద్ రఫీని ప్రత్యేక అధికారిగా నియమించారు. జిలేడుబుడకల మరియు కప్పట్రాళ్ల గ్రామాలకు బి. ఉషారాణి బాధ్యతలు చేపట్టనున్నారు. కె. వెంకటాపురం మరియు పల్లెదొడ్డి గ్రామాలకు ఎం. సుదర్శనం నియమితులయ్యారు. కొత్తపేట మరియు కుంకనూరు గ్రామాలకు ఎన్జీ వెంకటేశ్‌ను నియమించారు. మాచారం గ్రామానికి కె. విజయ నిర్మలాదేవిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఈ నియామకాల ద్వారా గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఎంపీడీవో జ్యోతి పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధి పనులను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామంలో పారదర్శక పరిపాలన కొనసాగించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ చర్యతో దేవనకొండ మండలంలో పరిపాలనా వ్యవస్థ మరింత చురుకుదనం సాధించి, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ నమోదు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

## జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి






**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 15 (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుదల, జిల్లా స్థాయిలో నిర్ణయించిన లక్ష్యాలను ఇకపై మండలాల వారీగా విభజించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో లక్ష్యాల సాధన, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన అమలుపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కే పి ఐ ఎస్, లక్ష్యాలను మండలాల వారీగా విభజించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలానికి స్పష్టమైన లక్ష్యాలు కేటాయించడం ద్వారా పనితీరును మరింత పారదర్శకంగా ఉంటుందన్నారు. తమ శాఖల పురోగతి నివేదికలను ఏప్రిల్ 23వ తేదీలోగా సమర్పించాలన్నారు. పశుసంవర్ధక శాఖలో ఇప్పటికే 17 కీలక పారామీటర్లకు లక్ష్యాలు ఖరారు చేసినట్లు వెల్లడించారు. మినీ గోకులం షెడ్ల నిర్మాణ లక్ష్యాన్ని గత ఏడాది 600 నుంచి ఈసారి 1177కు పెంచడంపై పశుసంవర్ధక అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా లక్ష్యాలను చేరుకోలేమని భావిస్తే సంబంధిత అధికారులు సమర్థన నివేదిక జస్టిఫికేషన్ రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పశు సంవర్ధక, మత్స్య, కాలేజీ విద్య, శక్తి, మౌలిక సదుపాయాలు, ఇంటర్మీడియట్ విద్య శాఖలు A గ్రేడ్ లో, పాఠశాల విద్య, అటవీ శాఖలు A+ గ్రేడ్ లో వున్నాయని కలెక్టర్ తెలిపారు. గృహ నిర్మాణ పనుల్లో నెలవారీ లక్ష్యాల స్థానంలో త్రైమాసిక లక్ష్యాలను అమలు చేయాలని నిర్ణయించారు. ఇల్లు పూర్తైన తర్వాతే మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు తమ నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా హెచ్ఓడీలకు పంపాలని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ అన్ని అంశాలను సమన్వయం చేస్తూ క్షుణ్ణంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన నేపథ్యంలో అన్ని ప్రణాళికలు అదే దిశగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖ లక్ష్య సాధనలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, సమయపాలన పాటించాలని ఆదేశించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలును వేగవంతం చేయడం, శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం, లక్ష్య సాధనలో పారదర్శకత తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# బ్రాండెడ్ నారాయణ “బ్రాండ్” వస్త్రాలు

## శ్రీ లక్ష్మీ శారీ సెంటర్ బ్రాంచ్ గొప్ప ప్రారంభోత్సవం -అక్క చెల్లెమ్మలకు అతి తక్కువ ధరలకే బ్రాండ్ చీరలు -సూరత్, బనారస్, బాంబే రేట్ల కంటే తక్కువ ధరలు

**అనంతపురం ప్రతినిధి, ఏప్రిల్ 15,(రిపబ్లిక్ న్యూస్):**

వస్త్ర ప్రపంచంలో సామాన్యులకు సైతం అతి తక్కువ ధరలకు “బ్రాండెడ్ నారాయణ” బ్రాండ్ చీరలను అందజేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ఈ మూడు రాష్ట్రాలలో అక్క చెల్లెమ్మలకు చీరలను నాణ్యతగా అందజేస్తున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఆయనే లక్ష్మీ శారీ సెంటర్ అధినేత బ్రాండెడ్ నారాయణ భార్య లక్ష్మీ దేవి అని చెప్పవచ్చు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఎంతో విలువైన నాణ్యత గల చీరలను, చుడీదార్, పంజాబీ డ్రెస్సులు ఇలా అనేక రకాలైన వస్త్రాలను మూడు రాష్ట్రాలలో ఎవ్వరు ఇంత తక్కువ ధరలకు ఇవ్వరు అలాంటిది ఒక్క బ్రాండెడ్ నారాయణకే సాధ్యం. అక్క చెల్లెమ్మలకు బంపర్ ఆఫర్ లు ఇస్తూ వస్త్ర ప్రపంచంలో సరికొత్త ట్రెండ్ ను సెట్ చేశారు. బ్రాండెడ్ నారాయణ అందిస్తున్న అతి తక్కువ ధరల చీరల కోసం వివిధ ప్రాంతాల నుంచి అక్క చెల్లెమ్మలు, ఆయన అభిమానులు మహిళలు చీరలు కొనడానికి శ్రీ లక్ష్మీ శారీ సెంటర్ కు నిత్యం వందల సంఖ్యలో వస్తుంటారు. వీరిని దృష్టిలో పెట్టుకుని నాణ్యత ప్రమాణాలతో కలిగిన వస్త్రాలను అందించడంలో మూడు రాష్ట్రాలలో బ్రాండెడ్ నారాయణ ముందు వరుసలో ఉంటారు. ఆయన అందజేసే బంపర్ ఆఫర్లు అక్క చెల్లెమ్మలకు తరలు తగ్గించి ఇవ్వడంలో ఆయనకు ఆయనే సాటి.

### ఐదు రోజుల బంపర్ ఆఫర్.. తక్కువ ధరలకే డ్రెస్సులు

అనంతపురం నగరంలో శ్రీ లక్ష్మీ సారీ సెంటర్ నాలుగవ బ్రాంచ్ గా ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సీతారామరాజు, సాకే మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ముందుగా సారీ సెంటర్ ను వివిధ పూలు, బెలూన్లతో అలంకరించారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం 8:30 గంటలకు శ్రీ లక్ష్మీ శారీ





వస్త్ర ప్రపంచమే ఆయన లోకం.
అక్క చెల్లెమ్మలకు అతి తక్కువ ధరలకు
అందించే నైపుణ్యం ఆయన సొంతం.
ఆయన మహిళలకు చేసిన ఉచిత
సేవలు వెలకట్టలేనివి. కృషి, పట్టుదల
ఉంటే దేన్నైనా సాధించ వచ్చు అనే
దానికి నిదర్శనమే బ్రాండెడ్ నారాయణ.
పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు
అని నిరూపించిన వ్యక్తి బ్రాండెడ్
నారాయణ. కాలం, పరిస్థితులు ఒకేలాగా
ఉండకపోవచ్చు
కానీ పట్టుదల ఉంటే దురదృష్టాన్ని
అదృష్టంగా మలుచుకోవచ్చు అనే వాటికి
నిలువెత్తు సాక్ష్యం బ్రాండెడ్ నారాయణ.

సెంటర్ అధినేత బ్రాండెడ్ నారాయణ భార్య లక్ష్మీదేవి, ఆయన అభిమాన కుటుంబ సభ్యులు కలిసి గొప్పగా ప్రారంభించారు. అనంతరం బ్రాండెడ్ నారాయణ భార్య లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. శ్రీ లక్ష్మీ శారీ సెంటర్ నాలుగవ బ్రాంచ్ ప్రారంభోత్సవ సందర్భంగా దంపతులు ఇద్దరినీ పూలు పళ్ళు, పసుపు కుంకుమ, ప్రత్యేక చీరను అందించి శాలువాతో సన్మానించి, వారి ఇరువురికి స్వీట్లు అందజేశారు. అనంతరం యూట్యూబర్స్ ప్రత్యేకంగా బ్రాండెడ్ నారాయణ ఆయన సతీమణి లక్ష్మీదేవికి కేక్ తినిపించారు. తరువాత బ్రాండెడ్ నారాయణ వారి తల్లికి కేక్ తినిపించి అనంతరం పాదాభివందనం చేసుకొని ఆమెను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి ఆమె నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయం 8:30 గంటలకు ప్రారంభోత్సవం అయిన తరువాత శ్రీ లక్ష్మీ శారీ సెంటర్ లో చీరలు కొనడానికి మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు. అనంతపురంలోఅతి తక్కువ ధరలకు అందించే ఏకైక షోరూం ఉంది అంటే అది కేవలం బ్రాండెడ్ నారాయణదే. ఎందుకు అంటే బ్రాండెడ్ నారాయణ ఇచ్చే రేట్లు అనంతపురంలో ఎవరు ఇవ్వరు. సూరత్, బనారస్, బాంబే రేట్ల కంటే తక్కువకు బ్రాండెడ్ నారాయణ ఇస్తున్నారు. అక్క చెల్లెమ్మలకు, ఆడపడుచులకు నిత్యం అందుబాటులో ఉండే ధరలకే చీరలను అందిస్తున్నారు బ్రాండెడ్ నారాయణ. బయట రూ. 2 వేలు, రూ. 3 వేలకు ఇచ్చే చీరలను కేవలం రూ. 599కే బ్రాండెడ్ నారాయణ ఇస్తున్నారు. ఐదు రోజుల బంపర్ ఆఫర్ తో డ్రెస్సులు రూ.1500, రూ. 2000 ఉన్నాయి కానీ... బ్రాండెడ్ నారాయణ ఆఫర్ తో అది కేవలం రూ.699కే ఇస్తున్నారు.

ఆడపడుచుల కోసమే బ్రాండ్ చీరలు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీ లక్ష్మీ శారీ సెంటర్ గొప్పగా ప్రారంభించిన ఆయన ఆడపడుచులకు నూతన వస్త్రాలు అతి తక్కువ ధరలకే అందించాలనే నిర్ణయంతోనే నాలుగవ బ్రాంచ్ ను ప్రారంభోత్సవం చేశారు. హోల్ సేల్ అయినా రిటైల్ అయినా అతి తక్కువ ధరలకు అందించడం అది కేవలం బ్రాండెడ్ నారాయణ కే సొంతం. బ్రాండెడ్ నారాయణ ఒక బ్రాండ్, అనంతపురంలో వ్యక్తిగతంగా తన టాలెంట్ తో ఒక బ్రాండ్ ను సృష్టించిన వ్యక్తి ఉన్నారు అంటే అది ఒక్క బ్రాండెడ్ నారాయణ అని చెప్పవచ్చు.

### టాలెంట్ తో ఒక “బ్రాండ్” సృష్టించిన బ్రాండెడ్ నారాయణ

బ్రాండెడ్ నారాయణ అంటేనే అక్క చెల్లెమ్మలకు పెట్టింది పేరు. ప్రత్యేకంగా అభిమానించే మహిళలు మూడు రాష్ట్రాలలో వేల సంఖ్యలో ఉన్నారు అంటే అది ఒక్క బ్రాండెడ్ నారాయణ కే సాధ్యం. వేల సేవా





కార్యక్రమాలను చేసిన గొప్ప వ్యక్తి బ్రాండెడ్ నారాయణ. శ్రీ లక్ష్మీ శారీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం రోజున దాదాపు 20 మందికి పైగా మహిళ ఆటో డ్రైవర్లకు ఉచితంగా శారీలను అందజేసి వారిని ప్రత్యేకంగా సన్మానించారు. అంతకుముందు తన సొంత ఖర్చుతో వేల సంఖ్యలో సామూహిక సీమంతాలను నిర్వహించారు. సేవ చేయాలనే తపనతో వివిధ సేవా కార్యక్రమాలను తన సొంత డబ్బులతో చేపట్టిన వ్యక్తి బ్రాండెడ్ నారాయణ. ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ , సోషల్ మీడియాలో రెట్టింపు ఉత్సాహంతో ఆయన రీల్స్ ఉంటాయి. అంతే ఎనర్జిటిక్ గా ఆయన సోషల్ మీడియాలో దూసుకెళ్లిపోతుంటారు. వాటిని చూసిన వారు మళ్లీ మళ్లీ చూడాలనే తపనతో ఆ రీల్స్ కోసం ఎదురు చూస్తుంటారు. అదే బ్రాండెడ్ నారాయణ టాలెంట్. ఆ టాలెంట్ తోనే ఒక బ్రాండ్ ను అనంతపురంలో సృష్టించుకో గలిగారు. ఆయన “స్వయంకృషి”తో పైకి ఎదిగిన వ్యక్తి “బ్రాండెడ్ నారాయణ” అని చెప్పకనే చెప్పవచ్చు.

# ఇంటర్ పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన అఖిల్



**గుత్తి ఏప్రిల్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలం పరిధిలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఎం .ప్రసాద్, ఎం .కవిత దంపతుల కుమారుడు ఎం .అఖిల్ ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్ష ఫలితాలలో సత్తా చాటాడు. కర్నూలులోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అఖిల్ 470 మార్కులకు 464 మార్కులు సాధించాడు. మార్కులు సాధించిన అఖిల్ కు ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, అభినందించారు.

# సీనియర్ ఇంటర్ లో మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

### టాపర్ గా ఈశ్వరయ్య కుమార్తె



టాపర్ గా నిలిచిన మధు లోహిత (988)

**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 15, (రిపబ్లిక్ న్యూస్ ):** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మండల పరిధిలోని వెంగళరెడ్డిపేట గ్రామానికి చెందిన ఈశ్వరయ్య కుమార్తె మధు లోహిత 988 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో బండి ఆత్మకూరు మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ అబ్దుర్ రాఫీ తెలిపారు. సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసిలో టీ.మధులోహిత 988 మార్కులతో మండల టాపర్ గా నిలిచి అందరి ప్రశంసలను అందుకుంది.సీనియర్ ఎంపీసీలో వడ్ల సౌమ్య 969 మార్కులు, సిఈసిలో సాయి ప్రియ 932 మార్కులతో టాపర్లుగా నిలిచారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థులు 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో 448 మార్కులతో ప్రణవ్ వర్ధన్ శాస్త్రి, బైపిసిలో 446 మార్కులతో విజయ మణి, సీఈసీ గ్రూపు నందు 444 మార్కులతో సాయి సునంద ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థులు 85% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి 20వేలు విరాళం



**మంత్రాలయం, ఏప్రిల్, 15,(రిపబ్లిక్ న్యూస్** మండలం కేంద్రంలో నిర్మించనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి బూదురు వైఎస్సార్సీపీ నాయకులు మీనిగి జక్కయ్య 20 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. మంత్రాలయం మండలం బూదూరు గ్రామంలో తన స్వగృహములో నందవరం అంబేద్కర్ యువజన సంఘ సభ్యులకు ఈ విరాళాన్ని అందజేశారు. సందర్భంగా జక్కయ్య మాట్లాడుతూ తన శక్తి మేరకు అనాధలకు,దళితులకు పేదవారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జక్కయ్యకు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రకాశం,వినోద్ కుమార్ సురేష్, చక్రవర్తి,శేఖర్,సుందరరాజు వినోద్, గురురాజు తిప్పరాజు, హుస్సేనీ,తదితరులు పాల్గొన్నారు.

# బనవాసి లో లక్ష్మి నరసప్ప తాత గుడికి విరాళము

### --ఈడిగ పెద్దయ్య అందజేత



**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 15,(రిపబ్లిక్ న్యూస్ )**
ఎమ్మిగనూరు మండల పరధిలో బనవాసి గ్రామంలో వెలసిన కడివెల్ల లక్ష్మీనరసప్ప తాత గుడి మండపం నకు విరాళం 42,000 వేలు 51 రూపాయి కడివెల్ల ఈడిగ పెద్ద నరసన్న కుమారుడు ఈడిగ పెద్దయ్య గౌడ్ గుడి మండపమునకు విరాళం గుడి పెద్దలకు అందజేత వాళ్ళ కుటుంబం ఎల్లవేళలా దేవుని కృప ఉండునని ఆశిస్తున్నాం బనవాసి గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాలలో మెరిసిన విద్యార్థులు



ఆసియా జూనియర్ బై పి సి (430 )కెజిబివి స్కూల్



సునయన (939) సీనియర్ ఎంపీసీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల

**బండి ఆత్మకూరు ,ఏప్రిల్ 15, ( రిపబ్లిక్ న్యూస్) :** జూనియర్ ఇంటర్ ఫలితాలలో కస్తూరిబా పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ ద్రాక్షాయని, వెంకట నారాయణలు తెలిపారు. జూనియర్ ఇంటర్ విభాగంలో బైపిసి గ్రూపులో కస్తూరిబా పాఠశాల విద్యార్థిని ఆసియా 430 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచింది. 408 మార్కులతో నాగలక్ష్మి, 388 మార్కులతో దాక్షాయని ప్రతిభ కనబరిచారు.సీనియర్ ఇంటర్ లో మానస 801 మార్కులు, గురు ప్రసన్న 779 మార్కులు, లావణ్య 778 మార్కులతో ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు.జూనియర్ ఇంటర్ లో 94 శాతం సీనియర్ ఇంటర్ లో 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ద్రాక్షాయని తెలిపారు.బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో సునయన 900 మార్కులతో టాపర్ గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ వెంకటనారాయణ తెలిపారు. బైపీసీలో ఎస్ యాస్మిన్ బేగం 903 మార్కులు, సీఈసీలో ఈ మాధవి 893 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో బీ భారతీ 394 మార్కులు, బైపీసీ లో ఏ లక్ష్మీప్రసన్న 397 మార్కులు, సీఈసీలో ఏ చంద్రకాంత్ 350 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 63 మంది గాను 40 మంది ఉత్తీర్ణులయ్యారని 63.5% సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 95 మందికి గాను 84 మంది ఉత్తీర్ణత సాధించగా 88.4 శాతం ఉత్తీర్ణత లభించిందని కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ పేర్కొన్నారు.

# ఇంటర్ పరీక్ష ఫలితల్లో కేజీబీవీ పాఠశాల విద్యార్థుల హవా





**బేతంచెర్ల ప్రతినిధి,ఏప్రిల్ 15,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల పట్టణ సమీపంలో ఉన్న కస్తూరి బా పాఠశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితల్లో ఉత్తమ ప్రతిభ కనపబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అబిదా బేగం బుధవారం అన్నారు. మా పాఠశాల లో జజుజ గ్రూప్ చదివిన విద్యార్థులు కీర్తన యాదవ్ 937/1000, రాణి 935,త్రిష 932,శాంతి 451, సోనియా 447,హరిత 444, సాధించినట్లు ఆమె తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలియజేశారుద

# ఇంటర్ బైపీసీ ఫలితాల్లో మెరిసిన జర్నలిస్టు తనయ నిత్యశ్రీ

### 1000కి 978 మార్కులతో జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ

### తల్లి ఆశయమే లక్ష్యంగా కష్టపడి చదివిన విద్యార్థిని



**రాప్తాడు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 15, (రిపబ్లిక్ న్యూస్):** విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాప్తాడు మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ శ్రీనివాసులు, దివంగత ఉమాదేవి దంపతుల కూతురు నిత్యశ్రీ అద్భుత ప్రతిభ కనపరిచింది. ఇంటర్ బైపీసీ విభాగంలో ఈమె 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. బాల్యం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించిన నిత్యశ్రీ, ఇంటర్మీడియట్ చిలమత్తూరు మండలం టేకులోడులోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసించింది. ఏడాది క్రితం తల్లి ఉమాదేవి అనారోగ్యంతో మరణించినప్పటికీ, ఆ బాధను దిగమింగుకుని తన తల్లి కలను సాకారం చేయాలనే దృఢ సంకల్పంతో ఏమాత్రం కుంగిపోకుండా చదివి ఈ విజయాన్ని సొంతం చేసుకుంది. తండ్రి, విశాలాంధ్ర రాప్తాడు రిపోర్టర్ బుడగల శ్రీనివాసులు, పెద్దమ్మ కుమారి, బీటెక్ సెకండియర్ చదువుతున్న సోదరుడు అక్షయ్ సాగర్, కుటుంబ సభ్యులు, కళాశాల ఉపాధ్యాయుల నిరంతర ప్రోత్సాహంతోనే ఈ ఘనత సాధించానని నిత్యశ్రీ పేర్కొంది. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి సేవ చేయడమే తన లక్ష్యమని ఆమె తెలిపింది. ఒక సాధారణ జర్నలిస్టు కుటుంబం నుంచి వచ్చి, ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల స్థానిక ప్రజలు, బంధువులు, జర్నలిస్టు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ నిత్యశ్రీని అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో "సీమ" టాపర్లుగా ఎన్ ఆర్ ఐ విద్యార్థులు

### కళాశాల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి




**అనంతపురం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 15, (రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి రాయలసీమ టాపర్లు గా నిలవడం జరిగిందని విద్యాసంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ దివ్య రెడ్డి, ఎండి చంటి రెడ్డి పేర్కొన్నారు.అనంతపురం పట్టణంలోని శారదా నగర్ నందు గల ఎన్ ఆర్ ఐ విద్యార్థులతో కలిసి కళాశాల యాజమాన్యం సంబరాలు చేసుకున్నారు.

**అత్యద్భుతమైన అకాడమిక్ ప్రోగ్రామ్ ద్వారా సాధ్యం**

ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఎన్ ఆర్ ఐ విద్యాసంస్థలు అనంతపురంలో ప్రతి సంవత్సరం అత్యద్భుతమైన రిజల్ట్ లు సాధిస్తూ రాయలసీమకే అగ్రగామిగా నిలుస్తున్నాయన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం ఐ పి ఈ రిజల్టులలో ఎంపీసీ గ్రూప్ నందు 470 మార్కులకు గాను 466,462,459, 458,452,451, 450,446,446,440 సుమారు 400 మార్కుల పైన 40 మంది విద్యార్థులు ఎంపీసీ నందు, అదే విధంగా బైపీసీ నందు 455 మార్కులకు గాను 444,439,427, 411,406,404, ఎంఈసి, సిఈసి నందు 500 మార్కులకు గాను 483,469,448,441,433,415 మార్కులతో నూతన రికార్డులను సృష్టించడం జరిగిందని తెలిపారు. ఈ ఫలితాలన్నీ వారి యొక్క సెపరేట్ అకాడమిక్ ప్రోగ్రామ్ ద్వారానే సాధ్యపడ్డాయని, భోదనా సిబ్బంది కూడా 3 లేయర్లుగా విభజించబడి ఐ పి ఈ సిబ్బంది,రివిజన్ సిబ్బంది, జే ఈ ఈ సిబ్బందిగా విభజించబడి వారి యొక్క అత్యద్భుతమైన అకాడమిక్ ప్రోగ్రామ్ ద్వారా సాధించామని గర్వంగా తెలియజేశారు. అదే విధంగా టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అందరి యొక్క సహాయ సహకారాలతో రాయలసీమలో ఎన్ ఆర్ ఐ విద్యార్థులకు ప్రత్యేక స్థానం కలిపించుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్, అడ్మిన్ ప్రిన్సిపాళ్లు అంబిక రెడ్డి,అపర్ణ రెడ్డి, హర్షవర్ధిని, తలారి కవిత, దివ్యవాణి, ప్రశాంత్ నాయక్, రజిత మాధురి, గాయత్రి, విజయ్,ముఖేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

### నేర నియంతరణ, ప్రజల భద్రతకు భరోసా

### రోడ్డు ప్రమాదాలపై అవగాహన

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమాన

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 15, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. బుధవారం ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు**

అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.



**రహదారి భద్రత నిబంధనలు... ఉల్లంఘనలపై చర్యలు**

రహదారి భద్రతపై అవగాహన కల్పించడం, ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. సైబర్ నేరాలు,మహిళల భద్రత మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్దానిక పోలీసులకు గాని, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.




# జలధార జల హారతి పనులను వేగవంతం చేయాలి

### : కలెక్టర్ నిశాంత్ కుమార్





**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్**
మండలంలో జరుగుతున్న జలధార జలహారతి పనులను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జలధర జలహారతి కార్యక్రమం లో భాగంగా చేపట్టిన వందరోజుల పనుల ప్రగతిపై మండల అధికారులతో సమీక్షించారు అనంతరం మండలంలోని దిగువపల్లి కాకతి పంచాయతీలలో చెరువులను సప్లై చానల్స్ లను పర్యవేక్షించారు అదేవిధంగా మండలంలో భూ సమస్యల పరిష్కారం పై చెరువుల వద్ద రైతులతో ఆయన మాట్లాడారు. చెరువుకు అటవీ ప్రాంతం నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న కట్టను తొలగించాలని రైతుల అభ్యర్థనపై స్పందిస్తూ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి ,ఎంపీడీవో లీలా మాధవి ,పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ మండలంలోని అధికారులు పాల్గొన్నారు.

# వివో ఏ లకు మరియు నారి సిఆర్ పి లకు శిక్షణ తరగతులు

## ఏపిఎం మల్లికార్జున రాజు.





**ఓబులవారిపల్లి ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్.**

మండల కేంద్రం ఓబులవారిపల్లి లోని వెలుగు సమైక్య కార్యాలయంలో బుధవారం వివో ఏలు మరియు నారి సి ఆర్ పి లకు 2026 మరియు 2027 సంవత్సరమునకు గాను వార్షిక రుణ జీవనోపాధి కార్యక్రమం పై అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది, ఈ శిక్షణా తరగతులు ఏపీఎం మల్లికార్జున రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, ఏపిఎం మల్లికార్జున రాజు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రతి సంఘం లో సభ్యురాలు వారిగా సి. ఐ ఎఫ్ , ఉన్నతి లోన్స్, స్త్రీ నిధి లోన్స్, బ్యాంకు రుణాలు , వి ఓ రుణాలు కలిపి 5 రకాలలో ఏ ఏ లోన్స్ పొందటానికి వారికి అర్హత ఉన్నదో , వారికి ఏ అవసరం కోసం, ఏ నెలలో ఏ రకమైన లోన్స్ కావాలో , ఏరకమైన జీవనోపాది ఏర్పాటు చేసుకొంటారు అనేది మొబైల్ యాప్ ద్వారా సర్వే చేయవలసి ఉంటుందన్నారు .అలాగే కొత్తగా ప్రతి గ్రామంలో కనీసం 20 మంది పైన కొత్తగా జీవనోపాది ఏర్పాటు చేసుకొని మహిళా వ్యాపార వేత్తలు గా తయారు కావాలని ప్రణాళిక లు రూపొందించడం అవసరమన్నారు,16 వ తేదీన గ్రామ సమాఖ్యలో ఓ బి లు ముగ్గురికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు,అలాగే 17 వ తేదీన మండలం లో ఉన్న 37 గ్రామ సమాఖ్య లలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలిపారు, 18 వ తేదీన సీసీ లు,క్లస్టర్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని అందులో యస్ హెచ్ జి ల వారిగా 20 వ తేదీ నుండి 30 వ తేదీ లోపు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి అని అయన తెలిపారు.

ఈ నారీ సి ఆర్ పి లు 20 వ తేదీ నుండి సంఘం సమావేశాలు నిర్వహించి సభ్యులు అందరికీ సమాచారాన్ని తెలియజేసి వారు అడిగిన అవసరం కొరకు ఎంత డబ్బులు ఏ నెలలో కావాలో మినిట్స్ బుక్ లో వ్రాసి తీర్మానం చేసిన తర్వాత మొబైల్ యాప్ లో అప్లోడ్ చేసి సభ్యులు అందరితో బయోమెట్రిక్ వేయించి అప్లోడ్ చేయాలి అన్నారు, ఈ విధంగా అన్ని యస్ హెచ్ జి లకు సమాచారాన్ని తెలియజేయాలని తెలిపారు, ఈ శిక్షణ కార్యక్రమానికి ఓబులవారిపల్లి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజరు ఎం సి. గురు రాఘవేంద్ర రెడ్డి, మరియు బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ టీ.రజిత, ముక్కా వారిపల్లి కెనరా బ్యాంకు మేనేజరు మరియు సి సి లు దాము, గోవిందమ్మ తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఉప్పలపాడు గ్రామంలో పత్తి విత్తనాలు సీజ్





**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 15,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలంఉప్పల్‌పాడు గ్రామం నందు ఎస్‌కే.మహబూబ్ వలి కె.శ్రీనయ్య అనుమతి లేకుండా పత్తి విత్తనాలు అముతున్న కరణంగా సీజ్ చేయడం జరిగింది. కానిస్టేబుల్ MPEOల సమక్షం లో సీజ్ చెయ్యడం జరిగింది.

# రైల్వేకోడూరులో అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ఆరవ మరియు ముక్కా





**ఓబులవారిపల్లి ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్.**

పేదవాడి ఆకలి తీర్చడానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ బుధవారం రైల్వే కోడూరు పట్టణంలో ప్రారంభించడం జరిగినది,

కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గ యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ద్వారా ప్రతి ఒక్క పేద వాడికి గౌరవప్రదంగా భోజనం అందేలా చేయడం మా కూటమి సంకల్పం. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను మరింత విస్తరించలన్నారు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వం, పవన్ కళ్యాణ్ ప్రజాసేవా సంకల్పం కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన దిశను చూపుతున్నాయన్నారు,

ఈ ఇద్దరు నాయకుల సమన్వయంతో రాష్ట్రం సంక్షేమం, పురోగతిలో కొత్త అధ్యాయం రాస్తోందని తెలిపారు.ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ప్రజల సంక్షేమానికి ప్రతీక. సాధారణ ప్రజలకు, కార్మికులకు, రోజువారీ కూలీలకు ఇది పెద్ద ఆదరణగా నిలుస్తుందన్నారు,ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

అనంతరం ముక్కా రూపానంద రెడ్డి అరవ శ్రీధర్ ప్రజలకు భోజనం వడ్డించి వారితో కలిసి అక్కడే భోజనం చేశారు. ఈ అన్న క్యాంటీన్ ప్రభుత్వ



ఆసుపత్రికి దగ్గరలో ఉండడం వల్ల ఆసుపత్రికి వచ్చిన హెల్త్ బాగా లేని వారికి మరియు వారికి తోడుగా వచ్చినకుటుంబ సభ్యులకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు . ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున రావడం జరిగిందని వారితోపాటు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలు వచ్చాయి

## మీ పిల్లలను గమనించండి - ధైర్యం చెప్పండి

**దేవనకొండ ఏప్రిల్ 15 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల కావడంతో విద్యార్థుల్లో ఆనందం, నిరాశ మిశ్రమంగా కనిపిస్తోంది.

కొంతమంది విద్యార్థులు మంచి మార్కులతో ఆనందంలో మునిగితేలుతుండగా, మరికొందరు ఆశించిన ఫలితాలు రాక బాధపడుతున్నారు.

ఈ సందర్భంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

ఫలితాలు ఆశించిన విధంగా రాకపోతే పిల్లలు తీవ్ర నిరాశకు గురయ్యే అవకాశం ఉంది.

ఈ సమయంలో వారిని మందలించడం కంటే అర్థం చేసుకోవడం చాలా అవసరం.

పిల్లల భావాలను గౌరవించడం తల్లిదండ్రుల మొదటి బాధ్యతగా ఉండాలి.

"మార్కులు మాత్రమే జీవితాన్ని నిర్ణయించవు" అనే విషయం వారికి తెలియజేయాలి.

విఫలం అనేది జీవితంలో ఒక దశ మాత్రమే అని చెప్పాలి.

మళ్లీ ప్రయత్నించే ధైర్యం కల్పించాలి.

పిల్లలు ఒంటరిగా ఉండాలని ప్రయత్నించడం, మాట్లాడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే గమనించాలి.

వారితో సమయం గడిపి, వారి మనసులోని భావాలను తెలుసుకోవాలి.

స్నేహపూర్వకంగా మాట్లాడితేనే వారు మనసు విప్పుతారు.

పక్కవారి పిల్లలతో పోల్చడం పిల్లల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.

ప్రతి విద్యార్థి ప్రత్యేకత వేరు అని గుర్తించాలి.

వారి బలాలను గుర్తించి ప్రోత్సహించాలి.

ఫలితాల తర్వాత తీసుకోవాల్సిన తదుపరి నిర్ణయాల్లో కూడా పిల్లల అభిప్రాయాన్ని గౌరవించాలి.

వారికి ఇష్టమైన కోర్సులు, కెరీర్ మార్గాలు సూచించాలి.

బలవంతంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది.



ఈ సమయంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలి.

పునఃపరీక్షలు, రీ వెరిఫికేషన్ వంటి అవకాశాల గురించి వివరించాలి.

విద్యార్థులకు కొత్త అవకాశాలపై అవగాహన కల్పించాలి.

సోషల్ మీడియా ప్రభావం కూడా విద్యార్థులపై పడుతున్నందున తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.

ఇతరుల విజయాలను చూసి తమను తాము తక్కువగా భావించే పరిస్థితి రావచ్చు.

అలాంటి సమయంలో వారికి ధైర్యం చెప్పాలి.

పిల్లలపై అధిక ఒత్తిడి పెంచకుండా, వారిని అర్థం చేసుకోవడం ముఖ్యం.

ప్రతి ఫలితం ఒక కొత్త ప్రారంభానికి అవకాశం అని చెప్పాలి.తప్పిదాల నుంచి నేర్చుకోవడం కూడా విజయంలో భాగమే అని వివరించాలి.

అవసరమైతే కౌన్సెలింగ్ సహాయం తీసుకోవడం మంచిది.

పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదు.

సమస్యలను చిన్నగా తీసుకోకుండా వెంటనే స్పందించాలి.

మొత్తానికి, ఇంటర్ ఫలితాల సమయంలో తల్లిదండ్రులు సహనం, ప్రేమతో పిల్లలకు తోడుగా నిలవాలి.

వారికి ధైర్యం చెప్పి ముందుకు నడిపించాలి.

తల్లిదండ్రుల మద్దతే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుంది.

# ప్రముఖ మేకప్ కళాకారుడు,నంది అవార్డు గ్రహీత

# రామబ్రహ్మాం ఆచారి మృతి

**రామబ్రహ్మాం ఆచారి మృతి కళా రంగానికి తీరని లోటు: కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ**

**. 5 దశాబ్దాలుగా నంద్యాలలో విక్టోరియా రీడింగ్ రూమ్ దగ్గర శ్రీరామ డ్రస్ కంపెనీ నిర్వాహకులు.**

**నంద్యాల ఏప్రిల్ 15 (రిపబ్లిక్ న్యూస్) :**

కళారాధన సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక సభ్యుడు, నంద్యాల శ్రీరామ డ్రస్ కంపెనీ నిర్వాహకుడు,మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు పద్య పౌరాణిక నాటకానికి విశిష్ట సేవలు అందించిన మేకప్ కళాకారుడు రామబ్రహ్మాం ఆచారి ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. గోపవరం గ్రామానికి చెందిన రామబ్రహ్మాం ఆచారి మరియు తండ్రి శ్రీనివాస చారి, బాబాయ్ రామయ్య చారి, సోదరుడు బాలబ్రహ్మాం ఆచారి శ్రీరామ అడ్రస్ కంపెనీ ద్వారా అనేక దశాబ్దాలుగా పద్య నాటక రంగానికి విశేష మైనటువంటి సేవలు అందించారు.

53 సంవత్సరాల వయసులోనే అకాల మృతి చెందిన రామబ్రహ్మాం ఆచారి ఉత్తమ మేకప్ కు నంది పురస్కారం, కందుకూరి జిల్లా స్థాయి రంగస్థల పురస్కారం రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుకున్నారు.

వెంకటాచలం కాలనీలో ఉన్న రామబ్రహ్మాం ఇంటి వద్ద కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ , కళారాధన సాంస్కృతిక సంస్థ సభ్యులతో కలిసి రామబ్రహ్మాం పార్థివ శరీరానికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రామబ్రహ్మాం ఆచారి నంద్యాల కళారాధన, కడప సవేరా ఆర్ట్స్,కర్నూలు లలిత కళా సమితి, రెండు



**రాష్ట్ర ప్రభుత్వ నంది, కందుకూరి రంగస్థల పురస్కారాల గ్రహీత, ప్రముఖ మేకప్ కళాకారుడు దివంగత రామబ్రహ్మాం ఆచారి.**

తెలుగు రాష్ట్రాలలో అనేక నాటక, సాంస్కృతిక సంస్థలు ప్రదర్శించిన వేలాది పౌరాణిక పద్య నాటకాలకు,చారిత్రక నాటకాలకు అవసరమైన తెరలు కట్టడం,మైకులు, లైటింగ్ ఏర్పాటు చేయడం, పాత్రలకు అవసరమైన దుస్తులు,ఆభరణాలు సమకూర్చి,రంగస్థలం అలంకరణ చేసి,పాత్రోచితంగా ఆహార్యం ( మేకప్) అందించిన రూపశిల్పిగా చేసిన కళా సేవలు కళాకారుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు

నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నంది నాటకోత్సవాలలో రవీంద్ర భారతి హైదరాబాదులో ప్రదర్శించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర ,నిజామాబాద్ లో ప్రదర్శించిన రావణ ధాన్యమాలి, పార్వతీ పరిణయం వంటి నాటకాలకు పాత్రల రూపశిల్పిగా అద్భుతమైన మేకప్ అందించి ఆయా నాటకాలు విజయవంతంగా ప్రదర్శించడానికి దోహదం చేసిన కళాకారుడు రామబ్రహ్మాం ఆచారి అని డాక్టర్ రవి కృష్ణ తెలిపారు. ఈ నాటకాలు కేవలం నంది నాటకోత్సవాలలోనే కాకుండా రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ప్రదర్శనలు ఇచ్చిన సమయంలో వీరు అందించిన కళా సేవలు మరువలేనివన్నారు.

రామబ్రహ్మాం మృతి కళా రంగానికి ముఖ్యంగా పౌరాణిక పద్య నాటకానికి తీరని లోటుగా మిగిలిపోతుందన్నారు.

రామబ్రహ్మాం ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆ నటరాజును కళారాధన ప్రార్థిస్తున్నదని తెలిపారు.

బుధవారం నంద్యాలలో నిర్వహించిన అంత్య క్రియలలో అధిక సంఖ్యలో హాజరైన కళాకారులు అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు.

# ఎండాకాలం జాగ్రత్త

## డిహైడ్రేషన్ నుంచి రక్షణకు ఇవి తాగండి

**దేవనకొండ ఏప్రిల్ 15( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

ఎండాకాలం ప్రారంభమయ్యే సరికి ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతున్నాయి.

ఈ పరిస్థితుల్లో డిహైడ్రేషన్ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

శరీరంలో నీటి లోపం వల్ల అలసట, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.

ప్రత్యేకంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలి.

రోజుకు కనీసం 3 నుండి 4 లీటర్ల నీరు తాగడం అవసరం.

బయటకు వెళ్లే ముందు తగినంత నీరు తీసుకోవాలి.

ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.

కొబ్బరి నీరు సహజంగా శరీరాన్ని చల్లబరుస్తుంది.

ఇది శరీరానికి అవసరమైన ఖనిజాలను అందిస్తుంది.

మజ్జిగ తాగడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది.

నిమ్మరసం కూడా డిహైడ్రేషన్ నివారణకు సహాయపడుతుంది.

పండ్ల రసాలు తాగడం ఆరోగ్యానికి మంచిది.

ప్రత్యేకంగా తరబూజ, ఖర్బూజ వంటి పండ్లు తినాలి.

ఇవిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది.

కూల్‌డ్రింక్స్ కంటే సహజ పానీయాలు మంచివి.

చక్కెర ఎక్కువగా ఉన్న పానీయాలు తగ్గించాలి.

సూర్యరశ్మి ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకూడదు.

మధ్యాహ్నం 12 నుండి 3 గంటల మధ్య జాగ్రత్తగా ఉండాలి.

లైట్ కలర్ దుస్తులు ధరించడం మంచిది.

తలపై టోపీ లేదా గుడ్డ వేసుకోవాలి.

చెమట ఎక్కువగా పడితే నీరు ఎక్కువగా తాగాలి.

డిహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

తల తిరగడం, వాంతులు రావడం వంటి లక్షణాలు ఉంటాయి.

పిల్లలకు తరచుగా నీరు ఇవ్వాలి.

వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ అవసరం.

శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి.

వేడిలో ఎక్కువగా పని చేయకూడదు.

పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.

పాలు మరియు పాల ఉత్పత్తులు కూడా ఉపయోగకరంగా ఉంటాయి.

తాజా ఆహారం తీసుకోవడం మంచిది.

వేడిలో బయట ఆహారం తగ్గించాలి.

స్వచ్ఛమైన నీటిని మాత్రమే తాగాలి.

శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉంచాలి.

డిహైడ్రేషన్ వల్ల తీవ్రమైన సమస్యలు రావచ్చు.

అందుకే ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి.

పాఠశాలలు కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

ప్రభుత్వం ఆరోగ్య సూచనలు పాటించాలని సూచిస్తోంది.

గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

డాక్టర్లు ప్రజలకు సూచనలు ఇస్తున్నారు.

ప్రజలు ఈ సూచనలు పాటించాలి.

వేసవిలో ఆరోగ్యం కాపాడుకోవడం అత్యంత ముఖ్యము.

చిన్న జాగ్రత్తలు పెద్ద సమస్యలను నివారిస్తాయి.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి.

డిహైడ్రేషన్ నివారణకు నీరు ప్రధాన ఆయుధం.

సహజ పానీయాలు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.

ఎండాకాలంలో ఆరోగ్యంగా ఉండండి.

జాగ్రత్తగా ఉండి వేసవిని సురక్షితంగా గడపండి.



# రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమం

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మనోహరాబాద్ మండలంలోని కలకల్ లో జరిగిన అరయ్- ఆలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.డ్రైవర్స్ కు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించి, డ్రైవర్లకు పలు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను ప్రజలు అలవాటు చేసుకోవాలనీ,తూప్రాన్ కాలకాల్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఘనంగా చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన





ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహన చోదకులు హెల్మెట్ తప్పక తీసుకోవాలన్నారు. రోడ్డు పై ప్రయాణించేటపుడు ఎదుటి వారి అజాగ్రత్తలను కూడా గమనించి ప్రయాణించాలన్నారు.

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ,ప్రతి సం; దాదాపు 7000 ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్త లే ప్రమాదాల నివారణకు మార్గమన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, డీఎస్పీలు, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభ కనబరిచిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినిలు

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు కడప చెన్నై రహదారి లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబరిచి మంచి మార్కులతో విద్యాలయంలో టాపర్గా నిలవడం మాకు చాలా గర్వకారణం గా ఉందని విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ సునీత, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు శ్రావణి మరియు ఉపాధ్యాయ బృందం తెలియజేశారు, బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మా విద్యార్థినిలు పి. వినీత రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలలో 1000 మార్కులకు గాను 966 మార్కులు, మరియు కే ప్రవళిక మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో 455 మార్కులకు గాను 408 మార్కులు సాధించి అద్భుత ఫలితాలను మా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి సాధించడం చాలా గర్వకారణం గా ఉందని ఉపాధ్యాయ బృందం సంతోషాన్ని వ్యక్తం చేశారు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సునీత మరియు ఉపాధ్యాయురాలు శ్రావణి మాట్లాడుతూ ప్రవల్లిక తండ్రి కాలం చెందారని తల్లి వృత్తిరీత్యా పొట్టకూటి కోసం కువైట్ దేశంలో పని చేసుకుంటున్నారని స్వగ్రామం చిట్వేలి మండలం గాంధీనగర్ కు చెందిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందినదని ఆమె తల్లి ప్రవల్లికను మా విద్యాలయంలో చేర్పించి మంచి విద్యాబుద్ధులు నేర్పించమని చెప్పడం జరిగినదని మా కళాశాలలో మేము అందరికీ మంచి విద్యను అందిస్తామని మంచి విద్యాబుద్ధులు నేర్పుతామని





ఆమెకు వారు తెలియజేశమన్నారు, ప్రవల్లిక తల్లి ఆశలకు అనుగుణంగా మంచి మార్కులు సాధించి ఈరోజు మా కళాశాలకు మంచి పేరు తెచ్చిందని ఈ సందర్భంగా వారు అన్నారు అలాగే వినీత విద్యార్థిని ఓబులవారిపల్లి మండలం చిన్నంపల్లి పంచాయతీ హరిజనవాడకు చెందిన ఎస్సీ సామాజిక వర్గ విద్యార్థిని అని ఆమె తండ్రి వ్యవసాయ రైతని తల్లి పొట్ట కూటి కోసం గల్ఫ్ దేశంలో పనిచేసుకుంటున్నారని తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తూ ఆమె కూడా మంచి మార్కులు సాధించి ఈ విద్యాలయానికి మంచి పేరు తెచ్చారన్నారు వినీత మరియు ప్రవల్లిక సాధించిన ఈ అద్భుత విజయం వెనుక వారి తల్లిదండ్రుల ప్రోత్సహం,పట్టుదల ఉపాధ్యాయుల కృషి విద్యాలయ యాజమాన్యం పర్యవేక్షణ వారి విజయానికి కారణం అయ్యాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, విద్యార్థినీలు అందరికీ ఉన్నతమైన విద్యా ప్రమాణాలు విద్యాలయంలో చదువుతున్న అందరూ నేర్చుకొని మంచి మార్కులు సాధించి విద్యాలయానికి మంచి పేరు తేవాలని, తెచ్చేలా ఉపాధ్యాయ బృందం అందరు కృషి చేయాలని వారు అన్నారు

**కేజీబీవీ ఓబులవారిపల్లి జూనియర్ కళాశాల, చిన్న ఓరంపాడు**

విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో కేజీబీవీ ఓబులవారిపల్లి జూనియర్ కళాశాల, చిన్న ఓరంపాడు విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించడం గర్వకారణం అని ఇన్చార్జి ప్రిన్సిపల్ సునీత ఉపాధ్యాయ సిబ్బంది అన్నారు...

కే. ప్రవల్లిక 455 మార్కులకు గాను 408 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఆమె తండ్రి కాలం చేసారు , తల్లి కువైట్లో పనిచేస్తున్నారు. చిట్వేలు ప్రాంతం, గాంధీ నగర్, ఈమె ఎస్టి వర్గానికి చెందింది...

అలాగే పి. వినీత 1000 మార్కులకు గాను 966 మార్కులు సాధించి అద్భుత ఫలితాన్ని సాధించింది. ఆమె తండ్రి రైతు కాగా, తల్లి కువైట్లో పనిచేస్తున్నారు. చిన్నంపల్లి, హరిజనవాడ ప్రాంతానికి చెందిన ఈ విద్యార్థిని ఎస్సీ వర్గానికి చెందింది.

ఈ విద్యార్థినుల విజయానికి కళాశాల ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు కళాశాల యాజమాన్యం అందించిన సహకారం ప్రధాన కారణమని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయురాలు శ్రావణి, ఉపాధ్యాయ బృందం తెలిపారు..

# అన్నా క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**శింగనమల సంక్షేమం, ఏప్రిల్ 15, (రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోను అన్నా క్యాంటీన్ లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శింగనమల నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవ రెడ్డి , టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు ప్రారంభించారు. రూ.5 కే భోజనం కడుపునిండా అందించే అన్నా క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభించడం పట్ల గ్రామీణులు హర్షం వ్యక్తం చేశారు.

## వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను రద్దు చేసి ఆకలి మంటలు పెట్టించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ పేదలకు రూ.5 కే భోజనం అందించి, ఆకలి తీర్చుచున్న గొప్ప పథకమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను రద్దు చేసి, పేదలకు ఆకలి మంటలు పెట్టించారు. అంతేగాక అన్నా క్యాంటీన్ లు ను మల,మూత్రాలకు నిలయంగా మార్చిన ఘనుడు జగన్ అని పేర్కొన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పెద్దలు చెబుతారు, అటువంటి అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు అన్నం దక్కకుండా జగన్ చేశారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి అన్నా క్యాంటీన్ లు పునఃప్రారంభం చేసి, కోట్లమంది పేదలకు కడుపునిండా రూ.5 కే అన్నం పెట్టి, ఆకలి తీర్చడం పట్ల ప్రజలు ప్రభుత్వానికి ఆశీస్సులు అందించి, ఇది మంచి ప్రభుత్వమని కొనియాడుతున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగ రెడ్డి ,ఎంపీపీ సునీత ,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ,మండలాల సింగల్ విండో అధ్యక్షులు,శింగనమల మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శైలజ,టీడీపీ నాయకులు శ్రీధర్ బాబు,పసపల శ్రీరామ్ రెడ్డి,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ, రాష్ట్ర,జిల్లా,మండల స్థాయి టీడీపీ నాయకులు,రాష్ట్ర డైరెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

# శాంతిపురం మండలం లో ఘనంగా అంబేద్కర్ జయంతి

## జరుపుకున్న బహుజన సేన నాయకులు

**ఏప్రిల్ 16 రిపబ్లిక్ న్యూస్ శాంతిపురం**
శాంతిపురం పరిధిలో ఉన్నటువంటి అవకల దొడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా 135 వ జయంతి వేడుకలు జరుపుకున్న బహుజనసేన నాయకులు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుండి నడిపించిన గోవిందప్ప, డిఎస్ఎస్ నాయకులు,గణేష్ బహుజనసేన అకల దొడ్డి, దొడ్డి యూత్, కుమార్ ధనుష్,గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.. దండి కుప్పం బహుజన సేన నాయకులు అంగరంగ వైభవంగా ఊరేగింపు మరియు అక్కడ జయంతి వేడుకలు జరిపి ముందుండి నడిపించిన శ్రీనాథ్ బాబు, గురుమూర్తి,తిప్పన్నా, బహుజన సేన నాయకులు గ్రామస్తులు కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

విజల పురం గ్రామంలో నూతన విగ్రహం ఏర్పాటు చేసి బహుజన సేన,దళిత యువతను ఐక్యమత్యంతో ఘనంగా



అంబేద్కర్ జయంతి వేడుకలు చేసిన జిల్లా కార్యదర్శి నాగరాజు ముందుండి అంబేద్కర్ 135వ జయంతి అంగరంగ వైభవంగా చేయడం జరిగింది.









# రేగుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**మల్లాపూర్ ఏప్రిల్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో బుధవారం రోజున రాయికల్ పట్టణానికి చెందిన శ్రీ సత్య హాస్పిటల్ వారి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డా. ఉదయ్ కుమార్, డా. స్వేత లు సుమారు 150మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మెడిసిన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు డాక్టర్ లను అభినందిస్తూ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, కారోబార్ సుదాకర్, ఉపసర్పంచ్ గనవేని నందిని మల్లేష్, వార్డు సభ్యులు మహమ్మద్ బషీర్, కత్తి నరేష్, మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అదనపు కలెక్టర్ నాగేష్ స్పష్టం చేశారు.

బుధవారం చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే సందర్భంగా మెదక్ మండలంలోని ముక్త భూపతిపూర్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లల సైతం వాహనాల మీద తీసుకెళ్లేటప్పుడు హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పక ధరించాలని అన్నారు. మైనర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ ఓవర్ స్పీడ్ వాటి జోలికి పోవద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జన గణనపై రెండవ బ్యాచ్ కు అవగాహన సదస్సు

## సిద్దేశ్వర రావు.






**ఓబులవారిపల్లి ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రం ఓబుల వారి పల్లి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో బుధవారం జన గణనపై రెండోవ బ్యాచ్ కు ఏప్రిల్ 15 నుండి మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు మరియు మండల అభివృద్ధి అధికారి ఎంవిఎన్ రాజేందర్ తెలియజేశారు,ఈ సందర్భంగా సిద్దేశ్వర రావు, ఎంవిఎన్ రాజేందర్ మాట్లాడుతూ మొదటి బ్యాచ్ కి ఏప్రిల్ 8 నుండి మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగినదని రెండో బ్యాచ్ కి ఈరోజు నుండి మూడు రోజుల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారన్నారు శిక్షణ అనంతరం మీరు మే ఒకటో తారీకు నుంచి మీకు కేటాయించిన గ్రామాలలో మీ విధులను నిర్వహించవలసి ఉంటుందని వారన్నారు, 2027 వ సంవత్సరం జనాభా లెక్కలు మరియు గ్రామాలలో ఉన్న గృహాల నమోదు సక్రమంగా బాధ్యతగా నిర్ణయించిన సమయానికి పూర్తిచేసి ప్రభుత్వానికి అందించవలసినదిగా వారు ఎన్యూ మరేటర్లు, సూపర్వైజర్లకు సూచించారు, ఈ శిక్షణ తరగతులలో మీకు తెలియజేసిన విధివిధానాలను గ్రామాలలో తప్పనిసరిగా పాటించాలని అన్నారు,

# “రీతూ” ఓణీల ఫంక్షన్

## హాజరైన డా. తలారి రంగయ్య, వై సి పి నాయకులు



**అనంతపురం ప్రతినిధి, ఏప్రిల్ 15, (రిపబ్లిక్ న్యూస్):**
కుందుర్పి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంగళ మూర్తి గారాల పట్టి చిన్నారి రీతూ ఓణీల (ఆఫ్ సారీ) ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, కల్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త డా. తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి రీతూని ఆశీర్వదించారు.

ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారి రీతూకి ఆశీస్సులు వెల్లువెత్తాయి. కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాల మధ్య వేడుకను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె. హనుమంత రాయుడు, ఉపాధ్యక్షుడు భీమప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఏఆర్ వన్నూరు రెడ్డి, ఎంపీటీసీ డా. ఈరన్న, టౌన్ కన్వీనర్ హనుమంత రాయుడు, మాజీ హైస్కూల్ కమిటీ చైర్మన్ లచ్చన్న, రేవన్న తదితరులు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తల హాజరుతో కార్యక్రమం మరింత శోభాయమానంగా మారింది. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య చిన్నారి రీతూ ఓణీల వేడుక ఉత్సాహంగా కొనసాగింది

# సమయం 11 దాటినా సచివాలయానికి తాళం..

**పడిగాపులు కాస్తున్న ప్రజలు -ఉన్నతాధికారు స్పందించి సచివాలయ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి**

**నంద్యాల, ఏప్రిల్ 15, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల రైతు నగరం సమీపంలోని డిఎల్డిఓ కార్యాలయం ప్రక్కన ఉన్న సచివాలయం 11 దాటిన ఇంకా తాళాలు తెరువలేదు. సచివాలయ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు అక్కడ ఎండలో సచివాలయ సిబ్బంది ఎప్పుడు వస్తారు అని పడిగాపులు కాస్తున్నారు. గతంలో కూడా ఇదే సచివాలయం సమయపాలన పాటించడం లేదనీ పలుసార్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులను వెళ్ళే స్థానికులు సదరు సమస్యల మార్పు కోసం సచివాలయం వద్దకు వస్తే కనీసం తాళం కూడా ఇంకా తెరవలేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పని అయిన పెద్ద అయిన సులభంగా జరిగే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసింది. కానీ సచివాలయ సిబ్బంది మాత్రం రోజు రోజుకి ప్రజల పరిస్థితులను, అవసరాలను పట్టించుకునేందుకు అందుబాటులో లేరు అని ప్రజలు వాపోతున్నారు.





సచివాలయం ఎదురుగా పడిగాపులు కాస్తున్న స్థానికులు

### ఉన్నతాధికారులైనా స్పందించండి

ఎన్నో సార్లు ఈ రైతునగరం సచివాలయం సమయపాలన పాటించడం లేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అయిన కూడా సదరు ఉన్నతాధికారులు పంచడం లేదని ప్రజలు అంటున్నారు. డిఎల్డిఓ కార్యాలయం ప్రక్కనే ఉన్న సచివాలయ సిబ్బంది ఎలాంటి సమయపాలన పాటించడం లేదు.. జిల్లా అధికారులు ఉన్నారనే భయం లేదని.. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటే సచివాలయ సిబ్బంది ఇలా సమయపాలన పాటించకుండా ఎందుకు ఉంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## జలధార-జలహారతి కార్యక్రమంలో భౌగోళిక సాంకేతికతల వినియోగం

**నీటి భద్రత పెంపుకు ఏపీ ఎస్ఎసిప్రత్యేక చర్యలు**

**జిల్లా, మండల స్థాయి జల వనరుల మ్యాపుల సమర్పణ -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 15 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న జలధార – జలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయం, తాగునీటి సరఫరా మరియు భూగర్భ జలాల పునరుద్ధరణ లక్ష్యంగా భౌగోళిక సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఏపీ ఎస్ఏ సి,ఐటి & ఈసీ విభాగం ఆధ్వర్యంలో జిల్లాకు నియమితులైన శాస్త్రవేత్త కె. లక్ష్మీకాంత రెడ్డి జిల్లా, మండల స్థాయి జల వనరుల మ్యాపుల వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త జిల్లా కలెక్టర్‌తో సమావేశమై, జిల్లా మరియు మండల స్థాయిలో రూపొందించిన భౌగోళిక పటాలను సమర్పించారు. ఈ మ్యాపులలో వాగులు, కాలువలు, చెరువులు, నదులు, రిజర్వాయర్లు వంటి ఉపరితల జల వనరుల వివరాలతో పాటు జిల్లా, మండలాలు, గ్రామాలు, నివాస ప్రాంతాల పరిపాలనా సరిహద్దులు పొందుపరిచారు. అదనంగా రైల్వే మార్గాలు, రహదారి జాలం వంటి మౌలిక వసతుల వివరాలు కూడా చేర్చబడ్డాయి. ఈ పటాలు సాగునీటి శాఖకు గ్రామ స్థాయిలో ప్రణాళికలు రూపొందించడంలో, సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడంలో కీలకంగా ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో నీటి భద్రతను మెరుగుపర్చడమే లక్ష్యంగా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.


## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు

**అకస్మిక తనిఖీలో గైర్హాజరు సిబ్బందిపై చర్యలకు ఆదేశాలు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 15 రిపబ్లిక్ న్యూస్** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై సమగ్రంగా ఆరా తీసిన కలెక్టర్, సిబ్బంది నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో ఉదయం 10:10 గంటల వరకు ఇద్దరు వైద్యులు, ఒక ల్యాబ్ టెక్నీషియన్, ఒక ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాలేదని గుర్తించారు. అంతేకాకుండా విధులకు హాజరుకాని ముగ్గురు సిబ్బంది తరఫున ఎంపీ హెచ్ ఓ ద్వారా మూమెంట్ రిజిస్టర్‌లో సంతకాలు చేయడం వెలుగులోకి రావడం తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్, సంబంధిత ఐదుగురు సిబ్బందిపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సేవల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది



లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా, ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని, అందువల్ల సేవలలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.



## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వేగం పెంచాలి: సీఎస్ ఆదేశాలు

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 15 (రిపబ్లిక్ న్యూస్):** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి సిఎస్ జి. సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో 22ఏ తొలగింపులు, రీసర్వే, రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, 'ప్రాజెక్టు జలధార' వంటి




కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. 22ఏ సంబంధితంగా సుమారు 150 దరఖాస్తులు అందాయని, వాటిలో 111 కేసులకు పట్టాల పంపిణీకి సిద్ధం చేసినట్లు చెప్పారు. మిగిలిన 39 కేసులను అసైన్డ్ మరియు పోరంబోకు భూములుగా గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటికే పట్టాలు పొందిన లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, మిగిలిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జలధారజలహారతి' కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలోని 25 మండలాల్లో 191 గ్రామాలలో ఉన్న 330 చెరువులను నింపేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. చెరువుల కాస్కేడ్ వ్యవస్థపై దృష్టి సారించడం ద్వారా గ్రామాల్లో నీటి నిల్వలు పెరిగి సస్యశ్యామలంగా మారే అవకాశముందని పేర్కొన్నారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రతి చెరువు ప్రారంభం, ముగింపు వివరాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. చెరువుల్లో పెరిగిన మొక్కలు, పొదలను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించాలని, ఇందుకు అవసరమైన అనుమతులు ఇప్పటికే మంజూరు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ మాట్లాడుతూ, రెవెన్యూ అంశాలపై కూలంకషంగా దృష్టి సారించి, పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని ఆదేశించారు. 'జలధారజలహారతి' కార్యక్రమానికి సంబంధించి బ్యాంక్ వారీగా నివేదికలు రూపొందించాలని సూచించారు. స్థానిక ప్రజలతో సంప్రదించి చెరువుల నీటి నింపుదల స్థితిని పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. అదేవిధంగా, రీడింగ్ చానెల్స్ పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాగులు, వంకలను మేజర్ ఇరిగేషన్ కాలువలతో అనుసంధానం చేసే చర్యలు చేపట్టాలని సూచించారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి: జిల్లా కలెక్టర్

**గైర్హాజరు, నిర్లక్ష్యంపై కఠిన చర్యలు -ఆన్‌లైన్ హాజరు నమోదుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**

**పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులు సమయానికి పరిష్కరించాలి -పారిశుధ్యంపై గ్రామస్థుల ఫిర్యాదులకు వెంటనే పరిష్కరించండి**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 15 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు గ్రామస్థులకు సమర్థవంతంగా చేరాలంటే సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం, అబ్బీపురం గ్రామాలలోని స్వర్ణ గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై కలెక్టర్ సమగ్రంగా ఆరా తీశారు. ముఖ్యంగా సిబ్బంది ఆన్‌లైన్ హాజరు నమోదును పరిశీలించి, విధులకు సమయానికి హాజరై బాధ్యతాయుతంగా సేవలు అందించాలని స్పష్టం చేశారు. హాజరు నమోదులో ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం గమనించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు



గ్రామస్తులతో మాట్లాడిన కలెక్టర్, సచివాలయ సిబ్బంది ప్రవర్తన, సేవల నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ సేకరించారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం పెంచాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే వినతులను నిర్లక్ష్యం చేయకుండా, నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులపై



గ్రామస్తులు చేసిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని, వెంటనే అన్ని ప్రాంతాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. సచివాలయ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ కావాలంటే క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవా దృక్పథం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా, సమయానికి అందేలా ప్రతి సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

## కంజ్యుమర్ కోర్టులో కంగన్ వాటర్ డిస్ట్రిబ్యూటర్ పై పిర్యాదు

**ఫిర్యాదును స్వీకరించిన న్యాయమూర్తి**

**నంద్యాల ఏప్రిల్ 15 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాలలోని ఓ కంగన్ వాటర్ డిస్ట్రిబ్యూటర్ తో పాటు, కంగన్ సంస్థపై కంజ్యుమర్ కోర్టులో వినియోగదారుడు పిర్యాదు చేసారు. వినియోగదారుడు తనకు జరిగిన నష్టాన్ని అన్ని ఆధారాలతో కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం ఫిర్యాదును స్వీకరించింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని ఒక ప్రముఖ వ్యక్తి కంగన్ డిస్ట్రిబ్యూటర్ వద్ద 2022 లో రూ 2.77 లక్షలకు వాటర్ పూరిఫైర్ మెషిన్ ను కొనుగోలు చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంగన్ వాటర్ పూరిఫైర్ కావడంతో ఆల్కలైన్ నీటితో ఆరోగ్యం మెరుగవుతుందని భావించి పూరిఫైర్ కొనుగోలు చేశారు. అయితే కొన్ని రోజులకు ఆ వ్యక్తికి తన శరీరంలో మార్పులు కనిపించడంతో వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకున్నారు. రిపోర్టులో యూరిక్ యాసిడ్ పెరగడంతో ఒక్కసారిగా ఖంగుతున్నారు. తాగే నీటి ద్వారా యూరిక్ యాసిడ్ లెవెల్స్ పెరిగాయని వైద్యులు చెప్పడంతో వెంటనే ఆ వ్యక్తి సదరు డిస్ట్రిబ్యూటర్ కు సమాచారం అందించారు. ఇంటికి వచ్చిన డిస్ట్రిబ్యూటర్ పూరిఫైర్ లో మార్పులు ఉన్నాయని, కంపెనీ కి పంపించి మార్పు చేయిస్తానని, లేదా మీ డబ్బు వాపస్ ఇస్తానని చెప్పి పూరిఫైర్ ను తీసుకెళ్లాడు. అప్పటినుంచి పలు దఫాలుగా ఆ వ్యక్తి డిస్ట్రిబ్యూటర్ ను పూరిఫైర్ గురించి అడగగా నాలుగేళ్లుగా కాలయాపన చేస్తూ వచ్చాడు. కొన్ని రోజుల ముందు డిస్ట్రిబ్యూటర్ ను సదరు వ్యక్తి గట్టిగా నిలదీయగా అప్పుడే పూరిఫైర్ ను సర్వీస్ కు పంపించానని, అది బాగా పనిచేస్తుందని చెప్పి సర్వీస్ సెంటర్ లోని ఎంట్రీ పుస్తకంలో పూరిఫైర్ పంపించినట్లుగా సాక్షం సృష్టించాడు. దీంతో అనుమానం వచ్చిన కొనుగోలుదారుడు సంస్థను ఈ మెయిల్ ద్వారా వివరాలు కోరగా ఆ సీరియల్ నంబర్ కలిగిన పూరిఫైర్ తమ సంస్థలోని ఏ సర్వీస్ సెంటర్లో సర్వీస్ కు రాలేదని సంస్థ సమాధానం ఇచ్చింది. దీంతో కొనుగోలుదారుడు అన్ని సాక్షాలతో కంజ్యూమర్ కోర్టును ఆశ్రయించగా డిస్ట్రిబ్యూటర్ తో పాటు కంగన్ సంస్థకు సమన్లు జారీ అయ్యాయి. ఆరోగ్యం కోసం లక్షలు వెచ్చించి వాటర్ పూరిఫైర్ కొనుగోలు చేసిన చాలామంది వినియోగదారులు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. తాము కొనుగోలు చేసిన వాటర్ పూరిఫైర్ ల పనితీరుపై ఆందోళన చెందుతూ తమ వాటర్ మెషీన్లను పరీక్షించుకునే పనిలో పడ్డారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com